# పరిశుద్ధులను బలోపేతం చేయడం



ఆశిష్ రాయిచూర్

ఉచిత పంపిణీ కోసం మాత్రమే

ఆల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ & ట్రీచ్, బెంగళూరు, ఇండియా ముద్రించి పంపిణీ సింది.
మొదటి ఎడిషన్ ముద్రించబడింది: అక్టోబర్ 2005
తెలుగు అనువాదం - డిజిటల్ విడుదల డిసెంబర్ 2020

Contact Information:
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043 Karnataka,
INDIA

Phone: +91-80-25452617
Email: bookrequest@apcwo.org
Website: **apcwo.org**

Unless otherwise indicated, all Scripture quotations are taken from the Holy Bible, New King James Version. Copyright © 1982 by Thomas Nelson, Inc., Used by permission. All rights reserved.

Biblical definitions, Hebrew and Greek words and their meanings are drawn from the following resources:

Thayer's Greek Definitions. Published in 1886, 1889; public domain.

Strong's Hebrew and Greek Dictionaries, Strong's Exhaustive Concordance by James Strong, S.T.D., LL.D. Published in 1890; public domain.

Vine's Complete Expository Dictionary of Old and New Testament Words, © 1984, 1996, Thomas Nelson, Inc., Nashville, TN.

ఆర్థిక భాగస్వామ్యం

మా ఈ ప్రచురణలను ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యుల, భాగస్వాముల, స్నేహితుల ఆర్థిక సహకారంతో ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం సాధ్యపడుతున్నది. ఈ ప్రచురణ ద్వారా మీరు మేలు పొందినట్లయితే ఆల్ పీపుల్స్ చర్చ్ ద్వారా ప్రచురితమౌతున్న ఈ పుస్తకాల ముద్రణ, పంపిణీ కోసం ఆర్థికంగా సహకరించి తోడ్పడవలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మీ విరాళాలు ఏ విధంగా ఇవ్వాలి అని తెలుసుకోడానికి apcwo.org/give వెబ్‌సైట్ చూడండి. లేక, ఈ పుస్తకం చివరిలో "ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వామ్యం" అనే పేజీ చూడండి. కృతజ్ఞతలు !

మెయిలింగ్ జాబితా

ఆల్ పీపుల్స్ చర్చి నుండి ఉచిత పుస్తకాలు విడుదలైనప్పుడు తెలియజేయడానికి, మీరు apcwo.org వద్ద మా మెయిలింగ్ జాబితాకు చందా పొందవచ్చు

# పరిశుద్ధులను
# బలోపేతం చేయడం

# విషయసూచిక


పరిచయం ........................................ 1

1. దేవుని ప్రస్తుత కదలిక ........................................ 2

2. పరిశుద్ధుల పాత్ర ........................................ 10

3. ఐదు రకాల సేవకుల పాత్ర ........................................ 15

4. రూపాంతరీకరణ జరిగించడం ........................................ 22

5. నగరవ్యాపిత సంఘం ........................................ 29

6. ప్రార్థన ........................................ 35

# పరిచయం

ఈ ప్రచురణ ఐదు ప్రసంగాల సంకలనం. వీటిని నేను ఆల్ పీపుల్స్ చర్చ్ క్రైస్తవ నాయకుల సదస్సు 2008 లో బోధించాను. ఇది మేము బెంగుళూరు, ఇండియాలో జరిపిన మా మొట్టమొదటి క్రైస్తవ నాయకుల సదస్సు. ఈ సదస్సు మూలాంశం "పరిశుద్ధులను సిద్ధపరచడం."

నేను ఈ ప్రసంగాలను బెంగుళూరు మరియు భారత దేశమంతటా ఉన్న కాపరులు మరియు క్రైస్తవ సేవకులతో పంచుకోవలసిన అవసరం ఉందని భావించాను. ఈ ఉద్దేశంతోనే ఈ ప్రసంగాలను సేకరించి, కొత్తవి కలిపి, ముద్రించి విడుదల చేశాం. వీటి ద్వారా అనేకమంది లాభం పొందుతారని మా నమ్మకం. ఈ ప్రసంగాలు మొదటిగా అయిదు రకాల పరిచర్యలో ఉన్నవారిని ఉద్దేశించినవి అయినప్పటికి, విశ్వాసులందరికీ కూడా చాలా విలువైనవిగా ఉంటాయని నా అభిప్రాయం. ఇవి మామీద ఉన్న ఈ దేవుని కదలిక విషయంలో వారిని మేలుకొలపడానికి ఉపయోగపడతాయి.

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ నాయకులు "పరిశుద్ధుల ఉద్యమం" గా పిలుస్తున్న ఈ దేవుని నూతన కదలిక కోసం మనమంతా సిద్ధంగా ఉందాం. పరిశుద్ధుల ఉద్యమం ఇప్పటికే మొదలయ్యింది. మనం మారడానికి సిద్ధంగా ఉండాలి లేకపోతే విడిచిపెట్టబడతాం.

ఆశీర్వాదాలతో,
ఆశిష్ రాయచూర్

# 1. దేవుని ప్రస్తుత కదలిక

ఎఫెసీ 1:9-12
9 తన దయాసంకల్పము చొప్పున తన చిత్తమును గూర్చిన మర్మమును మనకు తెలియజేసి, మనకు సంపూర్ణమైన జ్ఞానవివేచన కలుగుటకు, ఆ కృపను మనయెడల విస్తరింపజేసెను.
10 ఈ సంకల్పమును బట్టి ఆయన పరలోకములో ఉన్నవే గాని, భూమి మీద ఉన్నవే గాని, సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చవలెనని తనలో తాను నిర్ణయించుకొనెను.
11 మరియు క్రీస్తునందు ముందుగా నిరీక్షించిన మనము తన మహిమకు
12 కీర్తి కలుగజేయవలెనని, దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమును బట్టి మనలను ముందుగా నిర్ణయించి, ఆయనయందు స్వాస్థ్యముగా ఏర్పరచెను. ఆయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయము చొప్పున సమస్త కార్యములను జరిగించుచున్నాడు.

ఎఫెసీ 3:9-11
9 పరలోకములో ప్రధానులకును అధికారులకును, సంఘము ద్వారా తనయొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి,
10 శోధింప శక్యము కాని క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో ప్రకటించుటకును,
11 సమస్తమును సృష్టించిన దేవునియందు పూర్వకాలము నుండి మరుగైయున్న ఆ మర్మమును గూర్చిన యేర్పాటు ఎట్టిదో అందరికిని తేటపరచుటకును, పరిశుద్ధులందరిలో అత్యల్పుడనైన నాకు ఈ కృప అనుగ్రహించెను.

దేవుడు తన అనంత ఉద్దేశాలను తెలియజేస్తూ వాటిని జరిగిస్తూ భూమి మీద పని చేస్తున్నాడు. ఆయన తన చిత్తాన్ని చేసే స్త్రీ పురుషుల ద్వారా తన ఉద్దేశాలను విడుదల చేస్తున్నాడు.

దేవుడు భూమి మీద తన పనిలో ఇంకా ఉన్నాడు. ఆయన తన ప్రణాళికలను, ఉద్దేశాలను తెలియ జేయడం ఆపివేయలేదు. ఆయన కోరుకున్న చోటుకి తీసుకువెళ్లడానికి మానవజాతి మీద పని చేస్తున్నాడు. తద్వారా కాలం సంపూర్ణం అయినప్పుడు సంపూర్ణమైన ఆయనయొక్క కళాఖండాలుగా మనల్ని ఒక చోటికి చేరుస్తాడు.

అపొ.కా. 3:19-21
19 ప్రభువు సముఖము నుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును మీకొరకు
20 నియమించిన క్రీస్తు యేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి.
21 అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆది నుండి తన పరిశుద్ధ ప్రవక్తల నోట పలికించెను. అంతవరకు యేసు పరలోక నివాసియై యుండుట ఆవశ్యకము.

దేవుడు కోరుకున్నవిధంగా అన్నిటినీ మరలా సరిచేసేవరకు ప్రభువైన యేసు పరలోకంలోనే ఉండాలి.

యేసు ఇంకా తిరిగి రాలేదు గనుక, దేవుని పునరుద్ధరణ పని మధ్యలోనే మనమింకా ఉన్నాం.

అన్నీ ఎలా ఉంటాయని దేవుడు ప్రకటించాడో, అన్నిటినీ అలాగే చక్కదిద్దుతున్నాడు.

సంఘం దేవుని పునరుద్ధరణ పనికి కేంద్రబిందువుగా ఉంది. ఎందుకంటే దేవుడు సంఘం ద్వారా తన వివిధ రకాల జ్ఞానాన్ని కనుపరచాలని ఉద్దేశించాడు.

## సంఘ చరిత్ర సమీక్ష

పరిశుద్ధాత్ముని పునరుద్ధరణ పని పరిశీలన

- 400-1400 AD- చీకటి యుగంలో సంఘం అధ్యాత్మికంగా డీలా పడింది.

పునరుజ్జీవం మరియు పునరుద్ధరణ

క్రీ. శ 1500 లో మార్టిన్ లూథర్ అనే వ్యక్తితో ప్రారంభమయిన మత పునరుద్ధరణ మొదలు, దేవుడు సంఘాన్ని క్రమక్రమంగా అనేక దశల పునరుద్ధరణల గుండా తీసుకువెళ్లాడు.

కొన్నిచోట్ల ఉజ్జీవం వచ్చి తర్వాత ఆగిపోయింది. తర్వాత మరికొన్నిచోట్ల ఉజ్జీవం వచ్చి అది ఉద్యమంగా అయ్యి బలమైన సత్యం పునరుద్ధరించబడి, దేవుని తాజా కదలిక విడుదలై ఆది సంఘంలో మతోద్ధరణగా మారింది. క్రీస్తు శరీరంలో మొత్తం కాకపోయినా ఎక్కువ భాగం, పునరుజ్జీవంతో పుట్టుకొచ్చిన దేవుని సత్యం మరియు కదలిక ద్వారా ప్రభావితమయ్యింది. ఇది సంఘానికి ఖచ్చితమైన సంస్కరణ అయ్యింది.

దేవుడు ఏదైతే మొదలుపెట్టాడో దానిని మనిషి ఒక సంస్థగా మార్చాడు. ఈ రోజున ఉన్న చాలా డినామినేషన్లు దేవుని నిజమైన కదలిక నుండి పుట్టినవే. దేవుడు ఏదైతే విడుదల చేశాడో దానికి ఒక క్రమాన్ని మరియు నిర్మాణాన్ని ఇవ్వడంలో తప్పులేదు గాని, సత్యం మరియు ఆత్మ దేవుని పనిని పునరుద్ధరించడానికి బదులు వాటిని ఒక విగ్రహంగా మార్చకుండా జాగ్రత్తపడాలి. దేవుని సత్యాన్ని, కదలికను బలపరచడానికి రూపొందిన క్రమం, నిర్మాణం మరియు పరిపాలనలను విగ్రహాలుగా మారిస్తే, గతకాలపు చచ్చిన అవశేషాలతో(అధ్యాత్మిక శిలాజాలు) ముగిస్తాం. ఇక మనకి జీవం, శక్తి లేని పద్ధతులే మిగులుతాయి.

దేవుడు సంఘం ద్వారా క్రమక్రమంగా సత్యాన్ని పునరుద్ధరిస్తూ తన ఆత్మ గాలులను విడుదల చేస్తున్నాడు. పునరుద్ధరించబడిన సత్యం నూతన సత్యం కాదు. అది వాస్తవానికి లేఖనాల్లో ఇంతకు ముందే వెల్లడైన సత్యం, కానీ మనకి దాన్ని చూసే ప్రత్యక్షత ఎప్పుడూ కలగలేదు. ఆత్మ దేవుని తాజా గాలులు అంటే పరిశుద్ధాత్ముడు మారుతున్నట్టు కాదు. అది కేవలం దేవుడు తన వ్యక్తిత్వంలోని నూతన కోణాన్ని అనుభవించడానికి అనుమతించడం. మనం ఇంతకు ముందు దాన్ని అనుభవించలేదు.

ప్రధాన ఉద్యమాలు, పునరుద్ధరించబడిన సత్యాలు మరియు వాటి ఫలితంగా ఏర్పడిన మత శాఖలు/ సంస్థల సంక్షిప్త సమాచారం ఇక్కడ ఇవ్వబడింది:

- 1500: ప్రొటెస్టంటు ఉద్యమం కృపలో విశ్వాసం ద్వారానే రక్షణ మరియు విశ్వాసులందరూ యాజకులే అనే ప్రత్యక్షతను తెచ్చింది.
    - లూథరన్, ఎపిస్కోపేరియన్ మరియు కాంగ్రిగేషనల్ మత శాఖలు ఏర్పడ్డాయి.
- 1600: ప్యూరిటన్ ఉద్యమం నీటి బాప్తీస్మం యొక్క ప్రాధాన్యత మరియు రాజ్యపరిపాలన నుండి సంఘం వేరుపడడం గురించిన అవగాహనను తెచ్చింది.
    - మెన్నోనైట్, బాప్టిస్ట్, మరియు ఇతర ముఖ్య సౌవార్తిక మత శాఖలు ఏర్పడ్డాయి.
- 1700: ది హోలినెస్ ఉద్యమం పరిశుద్ధపరచబడడం గురించి, సంఘం లోకంనుండి వేరుగా ఉండడం గురించిన అవగాహనను తీసుకొచ్చింది.

- ♦ మెథడిస్ట్, నజరీన్, చర్చ్ ఆఫ్ గాడ్, హోలినెస్ చర్చిలు/ మత శాఖలు ఏర్పడ్డాయి.

➢ 1800: ది డివైన్ హీలింగ్ ఉద్యమం భౌతిక దేహానికి దేవుని స్వస్థత గురించిన ప్రత్యక్షతను తెలియజేసింది.

- ♦ క్రిస్టియన్ మిషనరి ఎలయన్స్ మొదలైనవి ఏర్పడ్డాయి.

➢ 1900: పెంతెకోస్తు ఉద్యమం పరిశుద్ధాత్మ బాప్తిస్మం, భాషలలో మాట్లాడడం గురించిన ప్రత్యక్షతను తెచ్చింది.

- ♦ పెంతెకోస్తు ఉద్యమం 1900- 1940
    - అసెంబ్లి ఆఫ్ గాడ్, యునైటెడ్ పెంటికోస్టల్, ఫోర్ స్క్వేర్, చర్చ్ ఆఫ్ గాడ్ ఇన్ క్రైస్ట్.
- ♦ కరిష్మాటిక్ ఉద్యమం 1950-1970
    - నాన్ డినామినేషనల్ సంఘాలు, స్వతంత్ర సంఘాలు, కరిష్మాటిక్ సంఘాలు, ఫైత్ అండ్ వర్డ్ సంఘాలు, మినిస్టీరియల్ సహవాసాలు ఏర్పడ్డాయి.
- ♦ ప్రొఫెటిక్/ అపొస్టలిక్ ఉద్యమం 1980-1990
    - ప్రొఫెటిక్ సంఘాల సముదాయం, అపొస్టలిక్ సంఘాల సముదాయం

➢ 2000: పెంతెకోస్తు ఉద్యమం వచ్చిన తర్వాత సంఘంలో స్పష్టంగా గుర్తించదగిన అనేక కదలికలు క్రీస్తు శరీరం దేవునిలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కారణమయ్యాయి. క్రీస్తు శరీరంలో ఐదు-రకాల పరిచర్యలైన సువార్తికుడు (1950ల్లో), కాపరి (1960ల్లో), బోధకుడు (1970ల్లో), ప్రవక్త (1980ల్లో) మరియు అపొస్తలుడు (1990ల్లో) పునరుద్ధరించబడ్డాయి. ఇప్పుడు మనం పరిశుద్ధులైనవారు సేవా పరిచర్య కోసం సిద్ధపరచబడి విడుదల చేయబడే దేవుని క్యాలండరులోని సమయంలో ఉన్నాం.

ఎఫెసీ 4:11-13

11 మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన

12 జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణ పురుషులమగు వరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు, ఆయన ఈలాగు నియమించెను.
13 పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులను గాను, కొందరిని ప్రవక్తలను గాను, కొందరిని సువార్తికులను గాను, కొందరిని కాపరులను గాను ఉపదేశకులను గాను నియమించెను.

దేవుడు క్రీస్తు సంఘంలో ఐదు-రకాల పరిచర్యలన్నిటినీ పునరుద్ధరించాడు.

ఈ ఐదు-రకాల పరిచర్య పరిశుద్ధులైన వారిని సిద్ధపరచడానికి ఉద్దేశించబడింది.

మనం రాబోయే దేవుని కదలిక ఆరంభంలో ఉన్నాం:

- ♦ పరిశుద్ధుల ఉద్యమం

పరిశుద్ధుల ఉద్యమంలో ప్రతి విశ్వాసి (పరిశుద్ధుడు) దేవుని వాక్యంతో, ఆత్మ శక్తితో సిద్ధపరచబడి, ఆత్మ వరములతో సన్నద్ధులై, ఆశ్చర్య కార్యాలు, సూచకక్రియలు మరియు అద్భుతాలను జరిగిస్తూ సేవా పరిచర్యను చేస్తారు!

ఐదు-రకాల పరిచర్య, విశ్వాసుల కోసం ఇవ్వబడింది. అది విశ్వాసులకు సేవ చేయడానికి ఇవ్వబడిందే గాని మరోలా కాదు! ఈ దినాన మన సంఘాల్లో, సేవల్లో, ఐదు-రకాల సేవకులమైన మనం - విశ్వాసులు మన అవసరాలు తీర్చడానికి బతకాలి, మన అజెండాలకు అనుగుణంగా ఉండాలి, మన దర్శనాలు నెరవేర్చాలి అన్నట్టుగా ప్రవర్తిస్తున్నాం! ఇది పరిశుద్ధుల ఉద్యమంలో అంతరించిపోతుంది!

ఇక "ఒక-వ్యక్తి సైన్యం" అనేది ఉండదు. ప్రభువు యొక్క సైన్యం సేవాపరిచర్య చేయడానికి సిద్ధపరచబడ్డ వేలాది మరియు లక్షలాది మందితో ఉన్నపరిశుద్ధుల (విశ్వాసుల) సైన్యంగా ఉంటుంది.

కెప్టెనులు, నాయకులు ఉంటారుగానీ, "ఏకవ్యక్తి ప్రదర్శనలు" ఇక ఉండవు.
పరిశుద్ధులు సిద్ధపరచబడి విడుదల చేయబడినప్పుడు, క్రీస్తు శరీరం బలపరచబడడం మునుపెన్నడూ లేని విధంగా కట్టబడడం చూస్తాం.

అప్పుడు దేవుడు మనందరినీ కుమారుడైన దేవుని గురించిన విశ్వాసం, జ్ఞానముల ఐక్యతలోకి తెస్తాడు. మనం క్రీస్తు యొక్క స్వరూపంలోకి పూర్తిగా ఎదుగుతాం! ఈ దినాన ఉన్న క్రైస్తవ లోకాన్ని చూసి, విశ్వాసపు ఐక్యతలోకి విశ్వాసులందరూ రావడం అసాధ్యమని కొంతమంది చెప్పొచ్చు. మంచిదే గాని, మనం గనుక గతంలోకి వెళ్తే, ఆ అంధకార యుగంలోని దినాల్లోకి వెళ్లి, సత్యం పునరుద్ధరించబడే సమయం

వస్తుందని, మనం పరిశుద్ధాత్మ కార్యాన్ని అనుభవిస్తామని చెప్తే, అది అసాధ్యంగా కనబడి ఉండవచ్చు. అయినప్పటికీ, మనం ఎక్కడ ఉన్నామో చూడండి! ప్రభువు ఏమి చేశాడో చూడండి. కాబట్టి మనం సిద్ధపడి ఉండాలి. ఈ దినాన ఏదైతే అసాధ్యంగా కనబడుతుందో, అది త్వరలో వాస్తవం కాబోతుంది! క్రీస్తు మచ్చ, ముడత లేని సంఘానికి తిరిగి వస్తాడు. ఎందుకంటే శరీరంలోని ప్రతి సభ్యుడు సరైన చోట అమర్చబడి, ప్రతి ఒక్కరూ వాళ్ళు చేయవలసిన దాన్ని వాళ్ళు చేస్తుంటారు (ఎఫెసి 5:27).

ఈ కిందివి చదవండి

ద డే ఆఫ్ ద సెయింట్స్, (2002), డా. బిల్ హామొన్ అపొస్టల్స్, ప్రోఫెట్స్ అండ్ ద కమింగ్ మూవ్స్ ఆఫ్ గాడ్, (1997), డా. బిల్ హామొన్

## పరిశుద్ధులు (విశ్వాసులు) ప్రాముఖ్యమైనవారు!

పరిశుద్ధులు (విశ్వాసులు) దేవునికి చాలా ప్రాముఖ్యమైనవారని మనం అర్థం చేసుకోవాలి!

### పరిశుద్ధులు దేవుని వారసులు

ఎఫెసీ 1:18
మరియు మీ మనోనేత్రములు వెలిగింప బడినందున ఆయన మిమ్మును పిలిచిన పిలుపు వల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యమెట్టిదో... మీరు తెలిసికొన వలెనని... మిమ్మును గూర్చి విజ్ఞాపన చేయుచున్నాను.

ఇది ఎంత అద్భుతమైన ఆలోచన! దేవుడు పరిశుద్ధుల్లో తన "స్వాస్థ్యాన్ని" స్తున్నాడు. పరిశుద్ధులు ఆయన విలువైన సొత్తు!

### క్రీస్తు పరిశుద్ధులలో మహిమపరచబడతాడు

2 థెస్స 1:10
ఆ దినమున తన పరిశుద్ధుల యందు మహిమపరచ బడుటకును, విశ్వసించిన వారందరి యందు ప్రశంసింప బడుటకును, ప్రభువు వచ్చినప్పుడు అట్టివారు ఆయన సముఖము నుండియు ఆయన ప్రభావ మందలి మహిమ నుండియు పారదోలబడి, నిత్యనాశనమను దండన పొందుదురు. ఏలయనగా మేము మీకిచ్చిన సాక్ష్యము మీరు నమ్మితిరి.

## పరిశుద్ధులు రాబోయే రాజ్యంలో పరిపాలిస్తారు

ఎంతో దూరంలో లేని రాబోయే కాలంలో, ఈ లోక రాజ్యాలు ప్రభువైన యేసు క్రీస్తు పరిపాలన కిందకు వస్తాయి. ఆయన రాజ్యానికి అంతం లేదు (దానియేలు 2:44; ప్రకటన 11:15). ఆసక్తికరమైన విషయం ఏంటంటే ఆ రాజ్యం పరిశుద్ధులకు ఇవ్వబడుతుంది. విశ్వాసులు దేవుని రాజ్యాన్ని పరిపాలిస్తారు! దేవుడు తన ప్రజలకు అలాంటి ముఖ్యమైన పాత్రను సిద్ధంచేసి ఉంచాడు!

దానియేలు 7:18,27

18 అయితే మహోన్నతుని పరిశుద్ధులే రాజ్యాధికారము నొందుదురు. వారు యుగయుగములు యుగయుగాంతముల వరకు రాజ్యమేలుదురు.

27 ఆకాశమంతటి క్రిందనున్న రాజ్యమును అధికారమును రాజ్య మహాత్మ్యమును మహోన్నతుని పరిశుద్ధులకు చెందును. ఆయన రాజ్యము నిత్యము నిలుచును, అధికారులందరును దానికి దాసులై విధేయులగుదురు. ఇంతలో సంగతి సమాప్తమాయెను అని చెప్పెను.

1 కొరింథీ 6:2

పరిశుద్ధులు లోకమునకు తీర్పు తీర్చుదురని మీరెరుగరా? మీవలన లోకమునకు తీర్పు జరుగవలసి యుండగా, మిక్కిలి అల్పమైన సంగతులను గూర్చి తీర్పు తీర్చుటకు మీకు యోగ్యత లేదా?

## పరిశుద్ధులు (విశ్వాసులు) ముఖ్యమైనవారు!

ఐదు- రకాల సేవకులుగా, మనం ఆయన ప్రజలు అంటే పరిశుద్ధుల విషయంలో దేవుని హృదయాన్ని కలిగి ఉండాలి. దేవుని ప్రజలకు దేవుడు విలువను ఇచ్చినట్టే మనమూ విలువను ఇవ్వడం మొదలుపెట్టాలి. మనం దేవుని ఉన్నత రూపకల్పనను నెరవేర్చడం కోసం పరిశుద్ధులపై పెట్టుబడి పెట్టాలి, వాళ్లని బలపరిచి సిద్ధపరచాలి. దేవుడు తన ప్రజలమీద ప్రేమను కలిగి ఉన్నట్టే మనం కూడా దేవుని ప్రజలపై ఆసక్తిని, లోతైన ప్రేమను కలిగి ఉండాలి. దేవుని ప్రేమ పాపాన్ని మాత్రం క్షమించి, బలహీనతలను మరియు ఇతర విషయాలను పట్టించుకోనిది కాదు. దేవుని ప్రేమ నిజానికి "కఠినమైన ప్రేమ," భరించే ప్రేమ, పరిమితులు ఎరుగని ప్రేమ. అది పాడుచేయకుండా దండించే తండ్రి ప్రేమ (హెబ్రీ 12:5-11). దానిలో ఓర్పు, దయ ఉంది; అన్నిటినీ నమ్ముతుంది కాని పాపం చేస్తే సంతోషించదు (1కొరింథీ 13:4-8). మనం పరిశుద్ధులకు సేవ చేస్తుండగా ఈ ప్రేమే మనల్ని ప్రోత్సహించాలి (2కొరింథీ 5:13-14).

మనం "పరిశుద్ధులను సిద్ధపరచడం" గురించి చర్చిస్తూ ఉండగా, పరిశుద్ధుల పాత్రను మరియు పరిశుద్ధుల ఉద్యమంలో ఐదు-రకాల సేవకుల పాత్రను అర్థం చేసుకోవాలి.

ఈ ఐదు-రకాల సేవకులు దేవుని కొత్త కదలికలోకి ఎలా మార్పు చెందగలరు? ఈ పరిశుద్ధుల ఉద్యమం ఏ విధంగా నగరాల్లో ఉన్న సంఘాన్ని, నగర పరివర్తనను ప్రభావితం చేయగలదు? ఈ విషయాల్లో కొన్నిటి మీద ముందున్న అధ్యాయాల్లో దృష్టిని పెడదాం.

# 2. పరిశుద్ధుల పాత్ర

మనం ప్రస్తుతం ఉన్న దేవుని కదలికలో పరిశుద్ధుల (విశ్వాసుల) పాత్రను మరియు పరిశుద్ధులు (విశ్వాసులు) చేయవలసిన పరిచర్యను అర్థం చేసుకోవాలి.

## ప్రతి విశ్వాసి ఒక సేవకుడు

ఎఫెసీ 4:7,11-12
7 అయితే మనలో ప్రతివానికిని క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిమాణము చొప్పున కృప యియ్యబడెను.
11 మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన
12 జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణ పురుషులమగు వరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు, ఆయన ఈలాగు నియమించెను.

ప్రతి విశ్వాసి వారి జీవితాల్లోకి దేవుడు విడుదల చేసిన కృప, అలాగే కొంత పరిమాణంలో ఏదో ఒక తలాంతుని కలిగి ఉంటాడు. దేవుడు ఐదు రకాల సేవకులకు సేవా పరిచర్య చేయడం కోసం పరిశుద్ధులను సిద్ధపరచవలసిన బాధ్యతను ఇచ్చాడు.

బైబిల్ ప్రకారం, ప్రతి విశ్వాసి ఒక సేవకుడే; కాబట్టి వాళ్ళు సేవాపరిచర్యను చేయాలి. సేవ అంటే కేవలం ఐదు రకాల సేవకులదే కాదు.

రోమా 12:4-6
4 ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవములన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో,
5 ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములమై యున్నాము.
6 మన కనుగ్రహింపబడిన కృపచొప్పున వెవ్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము

అందరు విశ్వాసులూ ఒకే రకమైన పనిని కలిగి లేరనేది నిజమే అయినా, క్రీస్తు శరీరంలో విశ్వాసులందరూ ఏదో ఒక పనిని కలిగి ఉన్నారని కనబడుతుంది. మనలో ప్రతి ఒక్కరికీ దేవుని కృపకు అనుగుణంగా, మనకు ఇవ్వబడిన విశేషమైన పనికి అనుగుణంగా శరీరంలో పనిచేయడానికి తలాంతులు ఇవ్వబడ్డాయి.

ప్రతి విశ్వాసిలో వాళ్ళు సేవచేయాలనే సత్యాన్ని మేల్కొల్పాలి. దేవుడు ఇప్పటికే వరములను, కృపను విడుదల చేసి, ప్రతి విశ్వాసికి ఒకటి లేక అంతకంటే ఎక్కువ విధులను నియమించాడు.

## విశ్వాసులకు పరిచర్యను అప్పచెప్పాలి - స్థానిక సంఘంలో అవకాశాలివ్వాలి

1 పేతురు 4:10-11

10 దేవుని నానా విధమైన కృప విషయమై మంచి గృహనిర్వాహకులై యుండి, ఒక్కొక్కడు కృపావరము పొందిన కొలది యొకనికొకడు ఉపచారము చేయుడి.

11 ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను, ఒకడు ఉపచారము చేసిన యెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యము నొంది చేయవలెను. ఇందు వలన దేవుడు అన్నిటిలోను యేసు క్రీస్తు ద్వారా మహిమ పరచబడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయన కుండును గాక, ఆమేన్.

దేవుడు తన పరిశుద్ధులకు వరములను మరియు కృపలను విడుదల చేయడానికి కారణం, ఆ వరములను ఒకరికి ఒకరు సేవచేయడం కోసం ఉపయోగించాలి. కాబట్టి విశ్వాసులకు స్థానిక సంఘంలో వాళ్ళ వరములను ఆయా స్థాయిల్లో వాడడానికి అవకాశాలు ఇవ్వాలి. ఇది ఏకకాలంలో వ్యక్తిత్వ అభివృద్ధి మరియు పరిణతి వచ్చేవిధంగా, అధికారులకు విధేయులై మరియు స్థానిక సంఘం యొక్క దర్శనం మరియు ఆదేశాలకు అనుగుణంగా ఉండేలా చూడాలి. కానీ, నేను గమనించింది ఏంటంటే, మన సంఘాలు చాలావరకు తమ వరములను కనుగొని వాటిని వాడడానికి ప్రోత్సహించబడని వాళ్ళతో, లేదా వాళ్ళ వరములను, కృపను ఎరిగినవాళ్లే అయినా అవకాశాలు లేకపోవడంతో వాటిని వాడలేని వాళ్ళతో నిండి ఉన్నాయి. సాధారణంగా వ్యక్తిత్వ అభివృద్ధి, పరిణతి, లోబడడంలాంటి వాటిని కలిగి "తర్ఫీదులో ఉండి" లేదా "పట్టు కలిగి" ఉన్నవాళ్ళు చాలా కొద్ది మంది మాత్రమే ఉంటారు. చాలా మంది నిజానికి చురుగ్గా ఉండరు, పని చేయరు.

ఇది మారవలసిన అవసరం ఉంది. స్థానిక సంఘం ఆ శరీరంలోని వాళ్ళు సమపాళ్ళల్లో చురుగ్గా ఉండి వాళ్ళ సేవలు చేయడానికి విడుదల చేయబడినప్పుడే అది నిజంగా పని చేస్తున్నట్టు (లేదా చురుగ్గా ఉన్నట్టు). ఒక సంఘంలో 100 మంది ఉండి, కేవలం 20 మంది మాత్రమే వాళ్ళ వరములను పనిని అర్థం చేసుకొని చురుగ్గా సేవచేస్తుంటే, ఆ సంఘం 20 మందితో పనిచేస్తూ 80 శాతం పనిచెయ్యని, చురుగ్గా లేని, ఆసక్తిలేని సభ్యత్వం కలిగి ఉన్నట్టే.

ఎఫెసీ 4:16
ఆయన శిరస్సయి యున్నాడు, ఆయన నుండి సర్వ శరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలువలన గలిగిన బలము చేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగ జేసికొను చున్నది.

ఎప్పుడైతే ప్రతి భాగం దాని వంతుని చేస్తుందో, అది శరీరం పెరగడానికి కారణమౌతుంది, ప్రేమతో క్రీస్తులాంటి పరిపక్వతలోకి కట్టబడుతుంది! శరీరంలోని ప్రతి విశ్వాసి చురుగ్గా అయ్యి వాళ్ళ సేవలోకి విడుదల చేయబడడానికి ఈ కారణం చాలు!

## కొంతమంది విశ్వాసులు బహిరంగ ప్రదేశాల్లో సేవచేయడానికి పిలువబడ్డారు

కొంతమంది విశ్వాసులకు వాళ్ళ సేవాస్థలం స్థానిక సంఘంలోని ప్రసంగ వేదిక కాకపోవచ్చు, కానీ మందిరం బయట బహిరంగ స్థలంలో అంటే – వ్యాపారంలో, ప్రభుత్వంలో, విద్యాలయాల్లో, వినోద స్థలాల్లో, కళలలో, ప్రసార మాధ్యమాల్లో, ఆటలు మొదలైన చోట్ల అవ్వొచ్చు.

పరిచర్య ప్రజలు ఎక్కడ ఉంటే అక్కడ, అంటే సంఘం లోపల, వెలుపల కూడా జరుగుతుందని మనం అర్ధం చేసుకోవాలి. చాలా మంది విశ్వాసులకు సంఘం వెలుపల ఉండే పరిస్థితుల్లో వాళ్ళ సేవను జరిగించే వరమును, కృపను పొందుకుంటారు. దీని అర్ధం వాళ్ళ సేవ స్థానిక సంఘానికి సంబంధం, అనుబంధం లేనిదని కాదు. స్థానిక సంఘమే వాళ్ళు సిద్ధపరచబడిన, బలపరచబడిన స్థలం. స్థానిక సంఘమే అలాంటి విశ్వాసులకి ఆహారం, సేదదీర్పు, సలహాలు, దిశానిర్దేశం మొదలైనవి పొందే స్థలం. అయినప్పటికి, వాళ్ళ ప్రాధమిక సేవా ప్రాంతం సంఘం వెలుపలి స్థలం - బయటి లోకంలో, మార్కెట్ ఉన్న చోటు.

వాళ్ళు నిపుణులు, వ్యాపారులు, రాజకీయవేత్తలు, అధ్యాపకులు మొదలైన వాళ్ళు కావచ్చు. వాళ్ళు మార్కెట్టు ఉన్న చోట సంఘాలను, ప్రార్ధనా గుంపులను, ఒవుట్ రీచ్ మొదలైన వాటిని నడపవచ్చు.

యెరూషలేములోని విశ్వాసులు హింసింపబడుటవలన చెదరిపోయి అపొస్తలులు, నాయకులు ఇంకా వెళ్లని ప్రాంతాలకు వెళ్ళి క్రీస్తుని ప్రకటించారు (అపో.కా 8,11). కొత్త పట్టణాలు, నగరాలకు సువార్త చేరుకుంది; సాధారణ విశ్వాసుల చేత సంఘాలు

నాటబడ్డాయి! ఒకసారి పరిస్థితులు సిద్ధమైన తర్వాత, సేవను బలపరచడానికి అపొస్తలులు యెరుషలేము నుండి కొంతమందిని పంపారు.

ఇది ఈరోజున కూడా జరగవచ్చు. పరిశుద్ధుల ఉద్యమంలో, దేవుడు మార్కెట్ స్థలాల్లోని విశ్వాసులను "పూర్తి-కాల పరిచర్యలో" ఉన్నవాళ్లు నేరుగా వెళ్లలేని ప్రాంతాల్లో తన రాజ్య వ్యాప్తికి వాడుకుంటాడు. కానీ, దీని అర్థం, మార్కెట్ వద్ద సేవను గురించి, క్రైస్తవుని పనిని గురించిన అవగాహనను మనం మార్చుకోవాలి. దీని గురించి మరి ఎక్కువగా తెలుసుకోడానికి దయచేసి ఆల్ పీపుల్స్ చర్చ్ వారి ఉచిత ప్రచురణ "పనివిషయంలో వాక్యం వైఖరి"ని చదవాలని మా సిఫారసు.

విశ్వాసులు పరిశుద్ధాత్మలో నడవడం మొదలుపెట్టి సహజాతీతమైన శక్తిని విడుదల చేయడం మొదలుపెడతారు.

ఐదు-రకాల సేవా పరిచర్యల్లో ఉన్నవాళ్లవలె, విశ్వాసులు కూడా పరిశుద్ధాత్ముని శక్తిలో నడవడం మొదలుపెడతారు, సహజాతీత శక్తిని కనుపరుస్తారు, పరిశుద్ధాత్ముని వరాలు మొదలైన వాటిని కనుపరుస్తారు.

యోహాను 14:12
నేను తండ్రి యొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేయును. వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

యేసు తాను భూమి మీద ఉన్నప్పుడు చేసిన సూచక క్రియలను, అద్భుతాలను, ఆశ్చర్యకార్యాలను అన్ని కాలాల్లో ఉన్న విశ్వాసులందరూ చేయాలని ఉద్దేశించాడు. సూచక క్రియలు, అద్భుతాలు, ఆశ్చర్యకార్యాలు కేవలం ఆది సంఘానికే పరిమితమని యేసు ఎప్పుడూ చెప్పలేదు. ఆయన విశ్వాసులందరూ అనేకుల జీవితాలను తాకడానికి తండ్రి పనులను చేయాలని, దేవుని ప్రేమను కనుపరచి ఆయన్ని మహిమపరచాలని ఉద్దేశించాడు.

ఆత్మ దేవుని తొమ్మిది వరాలు (1కొరింథీ 12:4-11) కేవలం ఐదు రకాల పరిచర్యలో ఉన్నవాళ్లకే కాక, విశ్వాసులందరికి అందుబాటులో ఉన్నాయి.

పరిశుద్ధుల ఉద్యమంలో, విశ్వాసులు తండ్రి యొక్క పనులను ఎప్పుడూ చేస్తూ ఆత్మయొక్క వరాలను సూచక క్రియలు, అద్భుతాలు, ఆశ్చర్యకార్యాల ద్వారా కనుపరుస్తారు! ఇది విశ్వాసికి కొలబద్ధగా ఉంటుంది.

తండ్రి పనులను చేస్తూ ఆత్మ వరాలను కనుపరిచే విశ్వాసులు విచిత్రమైన వాళ్ళు కాదు. సూచక క్రియలు, అద్భుతాలు, ఆశ్చర్యకార్యాలను కనపరచని వాళ్ళే విచిత్రమైన వాళ్ళు!

## కొంతమంది విశ్వాసులు "లోకం"లో పనిచేస్తూ కూడా ఐదురకాల పరిచర్యల్లో ఉండవచ్చు

దీనికి సిద్ధంగా ఉండండి! ఐదు రకాల పరిచర్యలోకి పిలువబడ్డవాళ్ళు ఎవరైనా, మనం దేనినైతే "సంపూర్ణ పరిచర్య" అని అంటామో దానిలోనే తప్పక ఉండాలని లేఖనాలు ఎక్కడా చెప్పలేదు.

పౌలు ఒక అపొస్తలుడు, అయినా తన జీవితంలో కనీసం కొంత కాలమైనా గుడారాలు తయారుచేసే వ్యాపారంలో ఉన్నాడు. అది అతన్ని తన ఐదు రకాల పరిచర్యకు అనర్హున్ని చేయలేదు.

మనం పరిశుద్ధుల ఉద్యమంలో చూడబోయేది ఏంటంటే, అపొస్తలులు, ప్రవక్తలు, ఐదు రకాల పరిచర్య విధుల్లో ఉన్నవాళ్ళు వ్యాపారం, రాజకీయాలు, కళలు, వినోదం, విద్య మొదలైన బహిరంగ స్థలాల్లో కూడా చురుగ్గా పాల్గొనడం చూస్తాం.

## దేవుడు విశ్వాసుల ద్వారా విడుదల చేసే దానికి వయో, లింగ భేదాలు లేవు

అపొ.కా. 2:17-18

17 -అంత్యదినముల యందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను. మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు. మీ యౌవనులకు దర్శనములు కలుగును. మీ వృద్ధులు కలలు కందురు.

18 ఆ దినములలో నా దాసుల మీదను నా దాసురాండ్ర మీదను నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవచించెదరు.

ఆత్మ నింపుదల వయో, లింగ భేదాలు లేకుండా అందరికీ ఉంటుంది. పరిశుద్ధుల ఉద్యమంలో ఇది జరగడం మనం చూస్తాం. కేవలం బాల్యదశలో ఉన్న యవ్వనస్థులు కూడా ప్రసంగిస్తారు, ప్రవచిస్తారు, క్రీస్తులాంటి వ్యక్తిత్వాన్ని చూపిస్తారు; ఆశ్చర్యకార్యాలు, సూచక క్రియలు, అద్భుతాలు జరిగిస్తారు. ఇది సాధారణంగా జరుగుతుంది. దేనినైతే నేర్చుకోడానికి పాత తరం వాళ్ళకి సంవత్సరాలు పట్టిందో, దానిని యువతరం వాళ్ళు చాలా త్వరగా నేర్చుకుంటారు. వాళ్ళు గత తరం వాళ్ళ పునాది మీద కడతారు. యవ్వనులు, ముసలివాళ్లు, పురుషులు, స్త్రీలు వాళ్ళ జీవితంలో దేవుని పిలుపుని ఆతృతతో, జ్ఞానంతో, ఆసక్తితో కొనసాగిస్తారు.

# 3. ఐదు రకాల సేవకుల పాత్ర

పరిశుద్ధుల ఉద్యమం మొదలైనప్పుడు ఐదు రకాల సేవకుల పాత్రలలో మార్పు వస్తుంది. ఐదు-రకాల సేవకులుగా మనం పరిపక్వతకు వచ్చి మనం ప్రాథమికమైన పని అయిన – సేవాపరిచర్య కోసం పరిశుద్ధులను సిద్ధం చేసే పనికోసం విడుదల చేయబడతాం. తద్వారా క్రీస్తు శరీరం బలపరచ బడుతుంది.

## ఐదు రకాల సేవకులుగా మన పాత్ర

ఐదు రకాల సేవకులుగా మన పాత్ర ఈ కింది వాటిని విశ్వాసులకు అందించడం అని అర్థం చేసుకోవాలి:

విశ్వాసులను పరిపక్వతలోకి, అంటే క్రీస్తు స్వరూపానికి తీసుకురావాలి

పరిచర్యలో మన గురి ప్రజలకు వినోదాన్ని ఇవ్వడం లేక కేవలం అవగాహన కలిగించడం కాదు గానీ వాళ్ళని వ్యక్తిత్వంలోను సేవలోను క్రీస్తుయొక్క స్వరూపంలోని పరిపక్వత వద్దకు తీసుకురావాలి.

దేవుని ఉద్దేశం ఏంటంటే, మనం ఆయన కుమారుడైన యేసు క్రీస్తు స్వరూపానికి అనుగుణంగా ఉండాలి (రోమా 8:29). మనం అన్ని విషయాల్లో ఆయన వలె ఉంటూ క్రీస్తుయొక్క స్వరూపంలోకి పూర్తిగా ఎదగాలి (ఎఫెసి 4:13,15).

అపొస్తలుడైన పౌలు యొక్క పరిచర్య గురించిన ప్రకటన ఇలా ఉంది, *"ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయన యెదుట నిలువబెట్టవలెనని, సమస్త విధములైన జ్ఞానముతో మేము ప్రతి మనుష్యునికి బుద్ధి చెప్పుచు, ప్రతి మనుష్యునికి బోధించుచు, ఆయనను ప్రకటించుచున్నాము. అందు నిమిత్తము నాలో బలముగా, కార్యసిద్ధి కలుగజేయు ఆయన క్రియాశక్తిని బట్టి నేను పోరాడుచు ప్రయాసపడుచున్నాను"* (కొలస్సీ 1:28-29). సేవలో మన పని దీనికి అనుగుణంగా, అంటే ప్రజలను క్రీస్తులో పరిణతి చెందినవారినిగా అందించేలా ఉండాలి.

విశ్వాసులను దేవుని వాక్యంలో అంటే ప్రస్తుత సత్యం, పునరుద్ధరించబడిన సత్యంలో సిద్ధపరచాలి

పౌలు ఎఫెసులోని పెద్దలకు తన ముగింపు మాటల్లో ఇలా అన్నాడు; *"ఇప్పుడు దేవునికిని ఆయన కృపా వాక్యమునకును మిమ్మును అప్పగించుచున్నాను. ఆయన మీకు క్షేమాభివృద్ధి కలుగ జేయుటకును, పరిశుద్ధ పరచబడిన వారందరిలో స్వాస్థ్యమునను(గహించుటకును శక్తిమంతుడు"* (అపొ.కా. 20:32). దేవుని వాక్యం ప్రజలను పైకి కట్టగలదు. దేవుని వాక్యం చిన్న పిల్లలను స్వాస్థ్యాన్ని అప్పజెప్పదగిన కుమారులుగా, కుమార్తెలుగా పరిణతి చెందిస్తుంది. ఐదు రకాల సేవకులుగా, విశ్వాసులను దేవుని వాక్యంలో కట్టుతూ, అంటే క్రీస్తు సంఘానికి తిరిగి ఇవ్వబడిన సత్యమంతటిలో కట్టుతూ వాళ్ళని తమ స్వాస్థ్యంలోకి తేవాలి.

మనం వ్యక్తిగతంగా పొందిన ప్రత్యక్షతలకన్నా ఎక్కువ ఇవ్వలేం. మనం అనుభవించని సత్యాన్ని మనం ఇవ్వలేం. కాబట్టి ఐదు రకాల పరిచర్యలో ఉన్న మనకు ఉన్న సవాలు, ఇప్పుడున్న సత్యము విషయంలో కొత్తగా అవ్వడం. గుడ్డివాడు గుడ్డివాన్ని నడిపించలేడు (లూకా 6:39). మనం గనక తాజా ప్రత్యక్షతను, అవగాహనను పొందకపోతే, దేవుడు భూమిమీద చేస్తున్నవాటి విషయంలో మనం గుడ్డివాళ్లంగా ఉంటే, దేవుని ప్రజలను ప్రస్తుత దేవుని కదలికలోకి నడిపించలేం.

విశ్వాసులను వాళ్ళ పిలుపు, స్థానం మరియు క్రీస్తు శరీరంలో వాళ్ళ పనిని గురించిన అవగాహనలోకి తేవాలి. ప్రతి విశ్వాసి ఒక సేవకుడనే ప్రత్యక్షతను నేర్పించాలి

సభ్యులందరికీ ఒకే రకమైన పని లేదన్నది నిజమే అయినప్పటికీ, శరీరంలో ఉన్న విశ్వాసులందరికీ ఏదో ఒక పని ఉందని మనం అర్థం చేసుకోవడం చాలా అవసరం (రోమా 12:4). విశ్వాసులు తమ సభ్యత్వపు పనిని కనుగొనేందుకు వాళ్ళల్లో చురుకుదనం తేవాలి. ఐదు రకాల సేవా పరిచారకులుగా, ప్రతి విశ్వాసి శరీరంలో తమ వంతు సేవను కనుగొని దాన్ని చేసేలా ప్రోత్సహించడం మన బాధ్యత.

దేవుని శక్తిని విడుదల చేయడం కోసం, తండ్రి యొక్క పనులను చేయడం కోసం విశ్వాసుల్ని సహజాతీతమైన విధానంలో సిద్ధపరచాలి

విశ్వాసులందరూ దేవుని శక్తిని కనుపరిచేవారిగా, తండ్రి యొక్క పనులను అంటే అద్భుతాలను, స్వస్థతలను, సూచక క్రియలను, ఆశ్చర్యకార్యాలను (యోహాను 14:12; మార్కు 16:17-18) చేసేవారిగా ఉండాలని ప్రభువైన యేసు చూస్తున్నాడు.

నవీన కాలపు సంఘం అద్భుతాలను, స్వస్థతలను, సూచక క్రియలను ప్రక్కకు పెట్టి, సామాన్య మానవుడు చేయగల జ్ఞాన సంపాదన, గొప్ప సంస్థగా చేయడం, ఇంకా అనేక ఇతర విషయాలకి ప్రాధాన్యతను ఇస్తుంది.

యేసు సంఘానికి ఇచ్చిన ఆజ్ఞ- ఆయన చేసిన పనులను, గొప్ప పనులను చేయడం వద్దకు మనం తిరిగి వెళ్ళాలి.

తండ్రి పనులను (అద్భుతాలను, స్వస్థతలను, సూచక క్రియలను) చేయడం యొక్క ప్రాముఖ్యతను అర్ధం చేసుకోవాలి:

- యేసు తండ్రి యొక్క పనులు పాత నిబంధన ప్రవక్తల సాక్ష్యంకన్నా గొప్పవని చెప్పాడు (యోహాను 5:36).
- యేసు చేసిన బోధకన్నా ఆయన్ని మెస్సీయగా దృవీకరించడంలో తండ్రియొక్క పనులు గొప్పవి. నిజానికి, ఆయన ఆశ్చర్యకార్యాలు చేసి ఉండకపోతే, మనం ఆయన చెప్పినదాన్ని నమ్మవలసిన అవసరం లేదని ఆయన చెప్పాడు! (యోహాను 10:24-25,37-38).
- యేసు ఫిలిప్పుకు, తాను నిజంగా తండ్రి వద్దనుంచి వచ్చినదానికి దృవీకరణగా తాను చేసిన పనులను చూపించాడు (యోహాను 14:8-11).
- బాప్తిస్మమిచ్చు యోహాను యేసును గురించి అనుమానపడ్డప్పుడు, ప్రభువు మరోసారి ఆయన చేస్తున్న అద్భుతాలను తాను నిజంగా మెస్సీయనే అనేదానికి రుజువుగా చూపించాడు (మత్తయి 11:1-5).

ఐదు రకాల పరిచర్యల సేవకులుగా, మనం సహజాతీతమైన వాటిని కనుపరచడంలో ముందుకి వెళ్ళాలి. పరిశుద్ధులు కూడా అద్భుతాలను, సూచక క్రియలను, ఆశ్చర్యకార్యాలను కనుపరిచేలా మనం వారిని తయారుచేయాలి.

సంఘాలను “నర్సరీ”ల స్థితినుంచి, సిద్ధపరచి పంపించే కేంద్రాలుగా రూపాంతరం చేయాలి

ఇది విచారకరమే గానీ వాస్తవం ఏంటంటే మన సంఘాల్లో చాలా సంఘాలు విశ్వాసుల్ని లాలించే ఆదివారం ఉదయం “నర్సరీ”లుగా ఉన్నాయి; ఆత్మలో కట్టబడి సిలువ యొక్క బలమైన సైనికులుగా తయారు చేయడంలేదు. మన స్థానిక సంఘాలు విశ్వాసులను సిద్ధం చేసి సంఘంలోను ప్రపంచంలోను దైవ అభిషేకం పొందిన పరిచర్యల్లోకి విడుదల చేసే స్థలాలుగా మారాల్సిన సమయం ఇది.

స్థానిక సంఘాలు విశ్వాసులను సిద్ధంచేసే పద్ధతులు ప్రక్రియలు కలిగి ఉండాల్సిన అవసరం ఉంది.

విశ్వాసుల్ని ఆత్మ యొక్క కొత్త కోణాల్లోకి నడిపించాలి

ప్రభువైన యేసు తాను భూమి మీద నడిచినప్పుడు కొలతలేని ఆత్మను కలిగి ఉన్నాడు (యోహాను 3:34).

మనం ఇప్పటివరకు పొందిన దానికన్నా గొప్పవైన ఆత్మ కొలతలు ఉన్నాయి.

మనం ఆత్మలో ఇప్పుడు ఉన్న దానికన్నా ఇంకా ఎక్కువ లోతుకు, ముందుకు వెళ్ళాలి.

ఆత్మ శక్తి ద్వారానే దేవుని రాజ్యం భూమి మీద ముందుకి వెళ్తుంది (జకర్యా 4:6; మత్తయి 12:28).

విశ్వాసులకు మార్కెట్ స్థలాల్లోను, లోకంలోను వాళ్ళ పిలుపుకు అవసరమైన ఆత్మ అభిషేకాలు, కొలతలు ఉన్నాయి; ఐదు-రకాల పరిచర్యల సేవకులుగా మనం వాటిని చేరేందుకు వాళ్ళకి సాయం చేయాలి (యెషయా 11:1-2).

## నిర్మాణాన్ని, పరిపాలనను అందించడం

పరిశుద్ధుల ఉద్యమంలో, ఐదు రకాల పరిచర్య, ఏది నిజంగా ముఖ్యమో దాని కోసం- అంటే పరిశుద్ధులను సేవకోసం సిద్ధం చేయడం కోసం, విడుదల చేయబడుతుంది. అది తన అత్యుత్తమ స్థాయిలో పని చేస్తూనే ఉండాలి. ఐదు-రకాల పరిచర్య నిర్వహణలో చాలామంది అవసరం ఉంటుంది. అపొస్తలిక నాయకత్వం మరియు పర్యవేక్షణ, ప్రవచనాత్మక జ్ఞానం మరియు ఆదేశాలు, కాపరి సంరక్షణ మరియు దిద్దుబాటు, నిలబెట్టి స్థిరపరచడానికి బోధకులు, సమకూర్చి ప్రోత్సహించడానికి సువార్తికుల అవసరం ఇంకా ఉంది.

పొస్తలులు

అపొస్తలులు వాళ్లు పిలువబడిన పనిని చేయడానికి - అంటే పునాదిని వేయడానికి, పరలోక నమూనాకు అనుగుణంగా నిర్మాణాన్ని ఏర్పాటుచేసి, రూపాన్ని సృష్టించడానికి నకలును పరలోకం నుండి పొందాలి. అపొస్తలులు ఒక ప్రత్యేక పరిచర్యకు దేవుడు ఇచ్చిన నమూనాను ఏర్పాటుచేస్తారు. సువార్తను చొప్పింపజేయడం కోసం సమాజంలోని ప్రత్యేక ప్రాంతాలను లేదా భౌగోళిక ప్రాంతాలను తెరవడానికి తాళాలను (వ్యూహాలను) కలిగిన అపొస్తలులు ఉంటారు.

వాళ్ళ నగరాలను, ప్రాంతాలను మార్చడానికి దర్శనాన్ని, దేవుని నడిపింపును కలిగిన అపొస్తలులు ఉంటారు.

ప్రవక్తలు

వాళ్ళ ప్రవచనాల ద్వారా చచ్చిపోయిన దర్శనాలను బతికింపజేసే, "ఇప్పటికి" అవసరమైన దేవుని వాక్యాన్ని తెస్తూ, అపొస్తలులు విడుదల చేసిన దర్శనాలు మరియు వ్యూహాలకు బలాన్ని అందించే ప్రవక్తలు కనపడతారు (ఎజ్రా 4:24;5:1,2).

బోధకులు

మనకి పరిశుద్ధులను నిలబెట్టి, కట్టి, పరిణతిని తెచ్చి, సిద్ధపరచడంలో కొనసాగే సేవను చేసే బలమైన అభిషేకంగల బోధకుల అవసరం ఉంటుంది.

కాపరులు

దేవుని పితృత్వం గురించిన లోతైన అవగాహన, దేవుని కుటుంబం కోసం భారంతో దేవుని ఇంటిలోని పరిశుద్ధులను పోషించి స్థిరపరిచే దేవుని హృదయానుసారులైన కాపరులను (యిర్మీయా 3:15) మనం చూస్తాం.

సువార్తికులు

పంటను సమకూర్చి, విశ్వాసులు కూడా అలాగే చేసే విధంగా సిద్ధపరిచే అభిషిక్తులైన సువార్తికులు కనపడతారు.

స్థానిక సంఘం నిర్ణీత స్థలంలో దేవుని ఇంటిగా ఇంకా కొనసాగుతుంది (1తిమోతి 3:15). ప్రతి విశ్వాసి (పరిశుద్ధుడు) స్థానిక సంఘానికి కట్టుబడి బాధ్యతగల సభ్యునిగా కొనసాగాలి. వాళ్ళు స్థానిక సంఘంలో ముఖ్యమైన భాగంగా ఉంటూ అధ్యాత్మిక క్రీస్తు సంఘంలో సభ్యత్వపు పనిని నెరవేర్చాలి. వారి దశమ భాగాలను కానుకలను వాళ్ళ స్థానిక సంఘంలో ఇస్తూ ఉండాలి. దేవుడు తన ప్రజల మధ్యలో క్రమాన్ని ఉంచుతాడు (1కొరింథీ 14:33,40). పరిశుద్ధులు "క్రమంలేని గుంపు"గా, వాళ్ళ సొంత దర్శనాలు కలలను బట్టి (న్యాయాధి 17:6;21:25) వాళ్ళ కళ్ళకు ఏది సరైనదో దాన్ని చేయరు.

యోవేలు యొక్క సైనికులవలె, పరిశుద్ధులు సమకూడి నడవడం, వారి వారి వరసలను అతిక్రమించకుండా ఉండడం, ఒకళ్లనొకరు తోసుకోకుండా, వాళ్ళ సొంత వరసలో నడిచేలా నేర్పించాలి (యోవేలు 2:7,8).

## అవసరమైన మార్పులను చేసుకోవాలి

ఐదు రకాల సేవ పరిశుద్ధుల ఉద్యమం కోసం సిద్ధపడడానికి కొన్ని సర్దుబాట్లు చేసుకోవాలి:

శరీరంలో విశ్వాసుల స్థానం, వాళ్ళ పనిని గురించి మన అవగాహనలో మార్పు

కేవలం ఐదు రకాల సేవల్లో ఉన్నవాళ్ళు మాత్రమే సేవ చేయాలని ఆలోచించడం మానివేసి ప్రతి విశ్వాసీ సేవకుడని ఆలోచించడం మొదలుపెట్టాలి.

విశ్వాసులపట్ల మన వైఖరిలో సర్దుబాట్లు

మనం అభద్రతా భావం, తక్కువగా అనుకోవడం, దేవుని ప్రజలను అదుపులో పెట్టుకొని వాళ్ళమీద పెత్తనం చేయాలనే ఆలోచనలను విడిచిపెట్టాలి. మనం మాదిరి ద్వారా నడిపించే బలమైన నాయకులుగా ఎదగాలి.

మనతోపాటు విశ్వాసులకు సేవచేసే స్థలం, అవకాశాలు కల్పించాలి

పౌలు ఏ విధంగా తిమోతిని తనతోపాటు సేవ చేయడానికి అనుమతించాడో అలాగే మనం కూడా విశ్వాసులను మనతోపాటు సేవ చేయనీయాలి (ఫిలిప్పీ 2:19-22).

మన స్థానిక సంఘాల్లో బృంద పరిచర్యను స్థాపించాలి

మనం మన స్థానిక సంఘాల్లో, “ఒకళ్లే అంతా చేసే” నాయకత్వపు తీరు నుండి బృందంగా సేవచేయడంలోకి కదలాలి. ఈ సేవాబృందాల్లో “పూర్తికాల” ఐదు-రకాల పరిచర్య సేవకులు, అలాగే మార్కెట్టు స్థలాల్లో వాళ్ళ ప్రాధమిక బాధ్యతగల ఐదు-రకాల పరిచర్య సేవకులు కూడా ఉండవచ్చు.

జ్ఞాన వివేకాలతో నడిపించాలి, కాపాడాలి, పరిపాలన చేయాలి

మనం విశ్వాసుల్ని ప్రోత్సహించి, తయారుచేసి వాళ్ళ సేవల్లోకి వారిని నడిపించినా, దైవ-నియమిత నాయకులుగా మన బాధ్యతలనుండి తప్పుకోకూడదు. మనం జ్ఞాన వివేకాలతో నడిపించాలి, కాపాడాలి, పరిపాలన చేయాలి. మనం విశ్వాసుల్ని వాళ్ళు సేవ చేయడం నేర్చుకుంటూ ఉండగా, విశ్వాసుల జీవితాల్లో పరిణతి, స్థిరత్వం వచ్చేలా నడిపించాలి.

## కొత్త పద్ధతుల సేవకు సర్దుబాటు చేసుకోవాలి

దేవుడు తన ప్రజల ద్వారా తన పనిని విడుదల చేయడానికి వివిధ రకాల సేవలు వివిధ రకాల కార్యక్రమాలు ఉన్నాయి (1కొరింథీ 12:5,6). తన పనిని తనకి నచ్చినట్టు చేయాలనుకునే దేవుని మనం కట్టడి చేయలేం. దేవుడు తన పరిశుద్ధుల ద్వారా కొత్త ఆలోచనల్ని, నశించినవాళ్లని చేరుకోడానికి ఇతర కొత్త మార్గాలు ప్రేరేపించి తాజాగా, కొత్తగా సేవను చేసే విధానాలను విడుదల చేస్తాడు. ఇవి మనం వేటికైతే "సేవ" అని అలవాటుపడ్డామో వాటికి చాలా భిన్నంగా ఉండవచ్చు. మనం దీనిని స్వాగతించడం నేర్చుకోవాలి, దేవుడు తన పరిశుద్ధుల ద్వారా విడుదల చేసే దానికి అడ్డుబండగా అవ్వకూడదు.

# 4. రూపాంతరీకరణ జరిగించడం

పరిశుద్ధుల ఉద్యమం ఆయన ప్రజలను సిద్ధపరచి సేవాపరిచర్యను చేసేలా చూసే దేవుని కదలిక మనపై ఉంది! ఐదు రకాల పరిచర్యల సేవకులుగా, మనం ఈ దేవుని కదలికలోకి మారాలి. ఆచారాలు, మన సొంత అభద్రతా భావాలు మనల్ని దేవుని ఉద్దేశాల్లోకి, భూమి మీద ఆయన ప్రస్తుత కదలికలోకి వెళ్లకుండా ఆపడాన్ని మనం అనుమతించకూడదు. మార్పుని చేసుకోవడంలో విఫలమైన ఐదు రకాల పరిచర్యల సేవకులు దేవుని సన్నిధి యొక్క "మేఘం, అగ్ని"తో కలిసి ముందుకు సాగడంతో వెనకబడిపోతారు.

## అడ్డుబండలుగా ఉన్న ఆచారాలను వదిలించుకోవడం

యేసు వాళ్ళ ఆచారాలకు అంటిపెట్టుకొని దేవుని ఆజ్ఞలను అతిక్రమించిన పరిసయ్యులు, శాస్త్రులతో దయగా మాట్లాడలేదు (మత్తయి 15:1-9). నిజానికి, వాళ్ళు మనిషి చేసిన ఆచారాల్లో ఎంత లోతుకి వెళ్లారంటే దేవుని వాక్యానికి బదులు వాళ్ళ ఆచారాలను బోధించారు.

మనల్ని వికలాంగుల్ని చేసే ఈ ఆచారాలను మనం వదిలించుకోవాలి.

- మనలో కొంతమందికి, మన మత సంప్రదాయాల్లో ప్రస్తుత అపొస్తలులు మరియు ప్రవక్తలకు స్థానం లేదు (మనం సువార్తికులు కాపారులు, బోధకులను మాత్రమే అంగీకరిస్తాం).
- మనలో కొంత మందికి పాతకాలపు "మత గురువు" మరియు "సామాన్యుడు" మనస్తత్వం ఇంకా ఉంది. ప్రతి విశ్వాసి ఒక సేవకుడని మనం అర్థం చేసుకోవాలి.
- మనలో కొంతమంది ఇంకా "అధ్యాత్మికతకు" "లౌకికతకు" ఎడబాటుని చూస్తున్నారు. దైవ-అభిషేకపు పని ఏదైనా అది మందిరం లోపల జరిగినా లేక లోకంలో జరిగినా (కార్పొరేటు ఆఫీసు, విద్యా సంస్థ, ఆటల మైదానం మొదలైనవి) అది పరిచర్యనే.
- మనలో కొంతమంది సేవ లేక సంఘం యొక్క వ్యవస్థ, క్రమం అనే ద్రాక్షాతిత్తిని మార్చడానికి ఇష్టంగా లేము. కొత్త ద్రాక్షారసం కొత్త ద్రాక్షతిత్తిలోనే ఉండాలి (మత్తయి 9:17). ప్రస్తుతం ఉన్న ఆత్మ కుమ్మరింపుకు (కొత్త

ద్రాక్షారసం) కొత్త మందిర వ్యవస్థ, పరిపాలన (కొత్త ద్రాక్షాతిత్తి) అవసరం. మన సంఘం లేక సేవా వ్యవస్థలో అపొస్తలుడు, ప్రవక్త, కాపరి, బోధకుడు మరియు సువార్తికుడు అనే ఐదు సేవా పరిచర్యలకు స్థానంలేదు. మన సంఘ వ్యవస్థ వల్లనే క్రీస్తు సంఘంలో నియమించిన అసలైన సేవా విధులను మనం తొలగించాం. అందువల్లనే పరిశుద్ధులను సేవా పరిచర్యకు సిద్ధపరిచే అవకాశం ఏ మాత్రం లేదు. మనం మన సంఘ వ్యవస్థను, క్రమాన్ని మార్చాలి లేకపోతే మనం ఆత్మ అనే ద్రాక్షారసంలేని ద్రాక్షా తిత్తులుగా అయిపోతాం.

- మనలో కొంతమంది కొన్ని మార్గాలు, పద్ధతుల్లో చిక్కుకుపోయాం. మనం దేవునిచే ఇవ్వబడ్డ శుద్ధమైన పద్ధతులు, వ్యూహాలు వాడతాం, కానీ అవి ఒక కాలానికి మాత్రమే పరిమితమై ఉంటాయి. మనం దేవుడు చేస్తున్న వాటితో కదలలేదు. నిన్న పనిచేసింది ఈరోజున దేవుడు కోరుకున్నది కాకపోవచ్చు. దేవునితోపాటు అడుగువెయ్యి.

ఉదాహరణలు:

- ఇత్తడి సర్పం (సంఖ్యా 21:8-9; 2రాజులు 18:4).
- మోషే, బండ నుండి నీళ్ళు (నిర్గమ 17:6; సంఖ్యా 20:8).
- బాప్తీస్మమిచ్చు యోహాను (యోహాను 1:35-37).
- అపొల్లో (అపొ.కా 18:24-26).
- ఎఫెసులో ఉన్న బాప్తీస్మమిచ్చు యోహాను అనుచరులు (అపొ.కా. 19:1-6).

## అభద్రతల నుండి విడుదల

అభద్రతలను ఎదుర్కొని వాటిని వదిలించుకుందాం. మనం లేచి దేవుని ప్రజలకు “తండ్రులు”గా, తల్లులు”గా అవ్వాలి.

పౌలు వలె మనం మన “తిమోతీ” లను పెంచి వాళ్ళని మన తోటి పనివారిగా అయ్యే చోటికి తేవాలి (రోమా 16:21), మనలాగా వాళ్ళు పరిచర్య పనిని చేయగలగాలి (1 కొరింథీ 16:10).

## అపొస్తలికత, ప్రవచనాత్మకతలకు స్పందించడం

నిజమైన అపొస్తలిక, ప్రవచనాత్మక పరిచర్యల విషయంలో మనం వైఖరులను మార్చుకోవాలి. వ్యక్తిగత స్థాయి, సంఘ పరిచర్య స్థాయిలు రెండిటిలోనూ దేవుడు సంఘంలో ఉంచిన ఐదు రకాల సేవలకు సుముఖంగా ఉండాలి.

దేవుడే సంఘంలో అపొస్తులులను, ప్రవక్తలను ఏర్పాటుచేశాడు (1కొరింథీ 12:28). దేవుడు దేనినైతే సంఘంలో ఉంచాడో దాన్ని తీసివేసే హక్కు మనకి లేదు.

మనకంటే ముందువెళ్ళి ప్రత్యక్షతలోను ఆత్మసంబంధమైన విషయాల్లోను కొత్త కోణాల్లోకి ప్రవేశించిన వారి నుంచి మనం నేర్చుకోవాలి. ఇవి రాయబడిన లేఖనాలకు విరుద్ధమైన బోధలు, అనుభవాలు కాదు. నిజానికి అవి దేవుడు తన ప్రజల కోసం ఇప్పటికే ఉద్దేశించిన వాటిని పునరుద్ధరించి నిర్ధారించేవి.

అపొస్తలిక, ప్రవచనాత్మక పరిచర్యలనుంచి మనం ప్రత్యక్షతను, జ్ఞానాన్ని పొందుకోవాలి.

మన జీవితాల్ని అపొస్తలిక, ప్రవచనాత్మక పరిచర్యలకు తెరుచుకున్నప్పుడు, మనలో కొంత మందికి అది పెద్ద అడుగే. దేవునిలో, ఆయన ఆత్మలో ఇంతకు మునుపెన్నడూ వెళ్లని చోటికి వెళ్లడానికి మనం సవాలు చేయబడతాం. ఇప్పటివరకు వాక్యంలో దాగి ఉన్న మర్మాలు, మన ఆధ్యాత్మిక నేత్రాలు చూడనివి, అకస్మాత్తుగా మనకు సజీవంగా కనబడతాయి (ఎఫెసి 3:5). ఆధ్యాత్మిక మర్మాలకు కళ్ళు తెరిచేలా చేయడం అపొస్తలిక, ప్రవచనాత్మక పరిచర్యల లక్షణం.

అపొస్తలిక, ప్రవచనాత్మక విషయాలకు మనం తెరవబడినప్పుడు, మనం సవాలు చేయబడే మరో విషయం ఏంటంటే, మనలో చాలా మందికి, మన పునాదులు తిరిగి వేయబడతాయి. సేవ, స్థానిక సంఘం గురించి మనకు సరైన దైవజ్ఞాన పునాదులు ఉన్నాయని మనం అనుకొని ఉండవచ్చు. కానీ, వీటిలో చాలావరకు కేవలం మనిషి చేసిన చెక్క, ఎండుగడ్డి, పొట్టు అని గ్రహిస్తాం. అపొస్తలికత, ప్రవచనాత్మకత ప్రభువునందు నిజమైన, ఆయన వాక్యానికి నిజంగా అనుగుణంగా కొన్ని విషయాల్లో, మన పునాదులను తిరిగి వేయడానికి కారణమౌతాయి (1కొరింథీ 3:10; ఎఫెసీ 2:20-21). అప్పుడు మనం దాని మీద కట్టుకోవచ్చు. దాని ఫలితంగా, మన జీవితాలు, సేవలు, మనిషికి చెందినవి కాకుండా మన ప్రభువును, రాజుని చిత్రీకరించే, సూచించే ఒక కొత్త రూపాన్ని, తాజా రూపాన్నిపొందుకుంటాయి.

## పరిశుద్ధుల సిద్ధపాటుకు ఆచరణీయ సూత్రాలు

### శ్వాసులకు బలమైన ఆహారం ఇవ్వాలి

మనం విశ్వాసుల్ని పాలతోనో, ప్రసంగవేదికల నుండి ఏదో పలచని సందేశాలతోనో పోషిస్తే పరిశుద్ధులు సేవకోసం సిద్ధంగా ఉంటారని మనం అనుకోలేం. దేవుని సంపూర్ణ సందేశం మాత్రమే విశ్వాసుల్ని ప్రతి మంచి పనికి గట్టిగా సిద్ధం చేయగలదు (2 తిమోతి 3:16).

పసిపిల్లలకు పాలవంటి వాక్యం అవసరమని నాకు తెలుసు (1పేతురు 2:2). కానీ పసిపిల్లలు త్వరగా పెరగడానికి ప్రోత్సహించాలి, అప్పుడు వాళ్ళు వాక్యంలోని బలమైన ఆహారం తీసుకోగలరు (హెబ్రీ 5:12-14).

మనం దేవుని పూర్తి సందేశాన్ని ప్రకటించాలి, ఆత్మ దేవుని సంగతులను విశ్వాసులకు బోధించి, పరిశుద్ధాత్మ దేవుని వరములను, సూచక క్రియలను, ఆశ్చర్యకార్యాలను, అద్భుతాలను జరిగించేలా శిక్షణ ఇవ్వాలి. క్రీస్తులాంటి వ్యక్తిత్వం, పరిణతికి మనం ప్రాధాన్యతనివ్వాలి.

విశ్వాసులు తమ పిలుపుని గుర్తించేలా సహాయపడాలి

విశ్వాసులు తమ పిలుపుని తెలుసుకొనేలా, క్రీస్తు శరీరంలో వాళ్ళ స్థానాన్ని, పనిని గుర్తించేందుకు మనం సహాయపడాలి. స్థానిక సంఘంలో, లోకంలో దాని ప్రకారం ఎలా జీవించాలో మనం చూపించాలి.
చాలామంది విశ్వాసులు కేవలం వాళ్ళ స్థానం, పని, వాళ్ళ పిలుపుని గుర్తించడం, కనుక్కోవడంలో సహాయం అందుకోకపోవడం వలన మన సంఘాల్లో ఉపయోగంలేని శక్తిగా, ఖాళీగా పడి ఉన్నారు.

ఐదు రకాల సేవకులు ప్రతి విశ్వాసి సేవకుడయ్యేలా ప్రాంగణం బయట పనిచేయాలి. స్థానిక సంఘంలోని ప్రతి విశ్వాసి వాళ్ళ పిలుపుని కనుగొనాలి, దాన్ని చేసేలా సిద్ధపడాలి, వాళ్ళ పిలుపుని విడుదల చేయాలి!

విశ్వాసులు పరిశుద్ధాత్ముని తట్టుతూ ఉండేలా ప్రోత్సహించాలి

విశ్వాసులు ఈ భూమిమీద తమ జీవితాన్ని జీవించడానికి తమ పరిచర్యలను నెరవేర్చడం కోసం పరిశుద్ధాత్ముని వేడుకొనటం నేర్పించాలి.

విశ్వాసులు సేవను, వృత్తిని జోడించడం ప్రోత్సహించాలి

స్థానిక సంఘాలు బహిరంగ సేవకు పిలువబడినవాళ్లని సిద్ధపరచడం మొదలుపెట్టాలి. మార్కెట్టు స్థలంలో ఐదు-రకాల సేవకులు లేవడానికి ప్రోత్సహించాలి

- మార్కెట్టు స్థలంలోని ఐదు రకాల సేవకులే బహిరంగ స్థలంలో పరిశుద్ధులను సిద్ధపరచడానికి తగిన వాళ్ళు.
- మార్కెట్టు స్థలంలోని విశ్వాసులు వాళ్ళ సేవ, సాక్ష్యం విషయంలో నిర్ణయం కోసం దేవుని స్వరాన్ని వినడం నేర్పించాలి. మార్కెట్టు స్థలం విశ్వాసులు

వాళ్ళు పని చేసేచోట ఆత్మ వరాలను, సహజాతీత వాక్కును విడుదల చేసేలా తర్ఫీదును ఇవ్వాలి.

- మార్కెట్టు స్థలంలోని విశ్వాసులు వాళ్ళ పనిలో బైబిలు సూత్రాలను ఎలా అన్వయించు కోవాలో, తద్వారా రాజ్య ప్రభావాన్ని ఎలా స్థాపించాలో నేర్పాల్సిన అవసరం ఉంది.
- మార్కెట్టు స్థలంలోని విశ్వాసులకు మార్కెట్లో రాజ్యపు అవుట్ పోస్టులను (స్థలం, సహవాసం, సంఘం) స్థాపించడం, రాజ్యాన్ని విస్తరింపచేసే విధానాలను ప్రభావితం చేయడం, రాజ్యపు ప్రయోజనాల కోసం సంపద బదిలీ అయ్యేలా చూడడం మొదలైనవాటి ద్వారా రాజ్యపు పురోగతికి తర్ఫీదు ఇవ్వవచ్చు.

సలహాదారునిగా ఉండు, సలహా ఇచ్చే సంస్కృతిని సృష్టించు

ఐదు రకాల సేవకులుగా, పరిశుద్ధులకు సలహాలను (తండ్రిగా, తల్లిగా) ఇవ్వాలి.

ఒక వ్యక్తి ఎక్కువ మందిని తయారు చేయలేరన్నది నిజమే. అయితే మనం కొంత మందిని తయారు చేసి, మన సంఘాల్లో, సేవల్లో తర్ఫీదు సంస్కృతిని సృష్టించి, పరిణతి చెందిన పరిశుద్ధులు ఇతరులకు విశ్వాసంలో తల్లిదండ్రులుగా ఉండడానికి ప్రోత్సహించవచ్చు.

పరిచర్య బాధ్యతలను అప్పజెప్పాలి

కొత్త అవకాశాలను సృష్టించండి, సేవ బాధ్యతలను నమ్మకమైన, సమర్ధవంతులైన విశ్వాసులకు అప్పగించండి. సేవ బాధ్యతలను అప్పజెప్పడమనే ఆలోచన వెనకటికి ఎప్పుడో మోషే కాలం నుంచి, అతని మామ యిత్రో అతనికి చెప్పినప్పటినుంచి కనబడుతుంది (నిర్గమ 18).

సేవాబృందాన్ని అభివృద్ధి చేయండి, బృంద సంస్కృతిని సృష్టించండి

ఇంతకు ముందు చెప్పినట్టుగా, సేవాబృందంలో భాగంగా, మనతోపాటు ఇతరులను కూడా పనిచేయ నివ్వాలి. పోటీతత్వం కాక, కలిసి సాధించాలనే లోతైన ఆలోచన కలిగి, బృందంలో ఉన్న వాళ్ళంతా పరిశుద్ధులను సిద్ధం చేయాలనే ఒకే గురివద్దకు చేరుకుంటూ, తద్వారా ప్రభువైన యేసుక్రీస్తుని మహిమపరిచే బృంద సంస్కృతిని సృష్టించండి!

వ్యూహాత్మకంగా ఉండండి

మనం వ్యూహాత్మకంగా పనిచేస్తూ, తన ప్రజల్ని లోకానికి ఉప్పుగా, వెలుగుగా తయారుచేస్తున్న దేవునితో పాటు వెళ్లాలి. ఉదాహరణకు, ఒక విశ్వాసి అతడు/ఆమె తన ఉద్యోగ జీవిత మార్పువల్ల వేరే ప్రాంతానికి మారితే, ఆ కొత్త స్థలంలో ఒక సంఘాన్ని నాటడానికి, గృహ కూడిక లాంటివాటిని మొదలుపెట్టడానికి అది ఒక అవకాశం అవ్వొచ్చు. విశ్వాసులను సిద్ధపరిస్తే ,ఇది తప్పకుండా సాధ్యం అవుతుంది.

రాజ్య-మనస్తత్వం కలవారమవ్వాలి

ఐదు-రకాల సేవకులమైన మనకు రాజ్య-మనస్తత్వం కలవారిగా అవ్వడం, పరిశుద్ధులను కూడా రాజ్య-మనస్తత్వం కలవారిగా శిక్షణ ఇవ్వడం చాలా ముఖ్యం. రాజ్య-మనస్తత్వం కలిగి ఉండడమంటే, దేవుని రాజ్య ఉద్దేశాలను రాజుయొక్క మహిమను వక్తిగత విషయాలు, మత శాఖలు, సేవలకు పైగా ఉంచడం.

## ఈ కింది పుస్తకాలు చదవండి

కింగ్ డమ్ బిల్డర్

అనేది అల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ అవుట్ రీచ్, బెంగుళూరు వారి ఉచిత ప్రచురణ. ఈ ప్రచురణలో చాలా ఆచరణీయ సంగతులను పేర్కొనడం జరిగింది. ఈ ప్రచురణ 4వ అధ్యాయం ఆత్మతో ప్రజలను ఎలా కట్టాలో తెలుపుతుంది. 7వ అధ్యాయం తర్ఫీదునివ్వడం మీద దృష్టిని పెడుతూ రాబోయే తరాన్ని లేవనెత్తడం గురించి చర్చిస్తుంది.

## మనం రూపాంతరీకరణ జరిగించకపోతే ఏమౌతుంది

ఐదు-రకాల సేవకులుగా, ప్రస్తుత దేవుని కదలిక అయిన పరిశుద్ధుల ఉద్యమంలోకి మారకపోతే, తీవ్ర పరిణామాలు ఉంటాయి.

ప్రభావం కోల్పోవడం

మనం గనక ప్రస్తుత దేవుని కదలికలోకి మారడంలో విఫలమైతే, విశ్వాసుల జీవితాల మీద మన పలుకుబడి, ప్రభావం తగ్గిపోతాయి. ఆధ్యాత్మిక ఎదుగుదల మీద, పరిణతి మీద, రాజ్యంకోసం ఉపయోగపడడంలో యథార్ధమైన కోరిక ఉన్న విశ్వాసులు కదలిపోయి పరిశుద్ధుల్ని సిద్ధం చేయడంలో పెట్టుబడి పెడుతున్న సంఘాలు, సేవలతో సంబంధం పెట్టుకుంటారు.

## దేవుడు అప్పజెప్పిన పనిలో వైఫల్యం వలన వచ్చే తీర్పు

పరిశుద్ధుల్ని సేవాపరిచర్య కోసం సిద్ధం చేయడం ఐదు రకాల సేవకుల కోసం దేవుడు ఇచ్చిన పని. దీనిలో గనక మనం విఫలమైతే, ఐదు రకాల సేవకులుగా మనకు ఇవ్వబడిన దేవుని పనిలో విఫలమైనట్టే. ఈ భూమి మీద మన జీవితం గురించిన లెక్కను అప్పజెప్పడానికి మనం ప్రభువు ముందు నిలబడినప్పుడు, మనం తక్కువగా కనపడతాం (2కొరింథీ 5:9-10).

# 5. నగరవ్యాపిత సంఘం

## నగరవ్యాపిత సంఘంలోని నూతన కోణాలు

నగరవ్యాపిత సంఘం సిద్ధపరచబడి విడుదల చేయబడినప్పుడు, నగరానికి (లేదా ఏ ప్రాంతమైనా- పట్టణం లేదా గ్రామమైనా) ఏమౌతుంది?

ఆ సంఘం ఆదివారం కూడికలకన్నా ఎక్కువగా బహిరంగ స్థలాల్లో కలుస్తుంది. వేర్వేరు స్థానిక సంఘాల్లో ఉన్న పరిశుద్ధులు వాళ్ళ సొంత స్థానిక సంఘంలోనైతే వారానికి ఒకసారి లేదా రెండు సార్లు కలుస్తారు, అదే బహిరంగ స్థలాల్లోనైతే వారానికి ఐదు నుంచి ఆరు రోజులు కలుస్తారు. పరిశుద్ధులంతా బహిరంగ స్థలాల్లో దేవుని ప్రత్యక్షపరచడానికి సిద్ధపడి ఉంటారు. వాళ్ళకి క్రీస్తు అధికారమే సాధారణ గుర్తింపు. స్థానిక సంఘం పేర్లు, మత శాఖలు, పరిచర్య అనుబంధాలు మసకబారిపోతాయి, ఇక వాటికి ప్రాధాన్యత ఉండదు. దేవుని మహిమను లోకమంతటా తేవడం కోసం సమిష్టి చొరవకు నాయకత్వం వహించడానికి సంఘం మధ్యలో, బహిరంగ స్థలాల్లో దైవ-అభిషేక నాయకులు లేస్తారు.

దీని ఫలితంగా, నగరాన్ని ప్రభావితం చేయడానికి స్థానిక సంఘాలన్నిటిలో గౌరవార్ధ వనరులతో జరిగించే ఐక్య కార్యక్రమాలను మనం చూస్తాం. ఇక నగరంలో ఒక స్థానిక సంఘమే ఏదో ఒకటి చేయదు.

నగరవ్యాప్తంగా కార్యక్రమాలు పరిశుద్ధుల ఐక్య వనరులతో అన్ని స్థానిక సంఘాల్లో, దైవ-అభిషేక అపొస్తలిక నాయకత్వంతో ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించినప్పుడు మన నగరం మీద ఎంత ప్రభావం ఉంటుందో మనం చూడగలమా? ఆరాధన బృందాలు, యవనస్తులకు ఔట్ రీచ్ లు, వీధి సువార్త బృందాలు, విజ్ఞాపన ప్రార్ధన గుంపులు, ఇతర వ్యూహాత్మక బహిరంగ స్థలాల ఔట్రీచ్ లు, అదేవిధంగా వీధి బాలలకు, పేదలకు, ఇల్లు లేనివాళ్ళకు సహాయం చేయడం మొదలైన సాంఘిక కార్యక్రమాలను ఈ ప్రత్యేక సేవల కోసం ఆసక్తిగల పరిశుద్ధులు చేయడం గురించి ఆలోచించండి. అప్పుడు నగరవ్యాపిత సంఘం  సమాజంలో బలమైన స్వరంగా అయ్యి నగరాన్ని ప్రభావితం చేసే మార్పుని తెస్తుంది. ఎప్పుడైతే నగరమంతటా ఉన్న సంఘం మారుతుందో, నగరం మారుతుంది!

## రాజ్యపు మనస్థత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలి

సంఘంలో సేవకోసం సిద్ధపడి, విడుదల చేయబడిన విశ్వాసులతో నిండివున్న ఒక నగర వ్యాపిత సంఘాన్ని లేవనెత్తడానికి ఎలా కలిసి పని చేయగలం?
మనం ఇంతకు మునుపు చెప్పినట్టు, ఆయా సంఘాల విశ్వాసులందరూ కలిసే సాధారణ స్థలం- పనిచేసే చోటు. వాళ్లందరినీ, "నా సంఘమే మెరుగైనది" అనే వేర్పాటువాదంతో ఉండకుండా, వాళ్ళు పనిచేసే చోటుని ప్రభావితం చేసేందుకు ఒక బృందంగా పనిచేసేలా ప్రోత్సహించాలి. విశ్వాసులకు, నగరవ్యాపిత సంఘంలో దైవిక క్రమాన్ని అతిక్రమించకుండా, ఇతర సంఘాల్లోనుంచి వచ్చిన విశ్వాసులతో పనిచేసేచోట కలిసి పనిచేయడం నేర్పకపోతే, దేవుని రాజ్య ఉద్దేశాలు ముందుకి కదలవు.

అపొస్తలిక నాయకులు వనరులను సమకూర్చడానికి (ప్రజలు, సమయం, డబ్బులు), నాయకత్వం అందించడానికి సిద్ధంగా ఉండాలి, ఆయన రాజ్యాన్ని నగరంలో స్థాపించాలనే ఒకే ఉద్దేశంతో స్థానిక సంఘ అడ్డంకులను దాటాలి. దీనిని ఏ ఒక్క వ్యక్తినో, సేవనో, స్థానిక సంఘాన్నో హెచ్చించకుండా చెయ్యాలి.

ఈ సహకార ప్రయత్నాల ద్వారా ఆత్మలు రక్షించబడినప్పుడు, జీవితాలు మారినప్పుడు, ఎక్కడైతే శిష్యులుగా అయ్యి సిద్ధపరచబడతారో అటువంటి వాక్య విధేయులకు తగిన మంచి స్థానిక సంఘంలో భాగమయ్యేలా ప్రోత్సహించాలి. వాళ్ళు చేరే స్థానిక సంఘం ముఖ్యం కాదు, ఎందుకంటే మనం ప్రజల హృదయాల్లో, జీవితాల్లో ఆయన రాజ్యవిస్తరణను కోరుకుంటున్నాం. అన్ని స్థానిక సంఘాల ఎదుగుదల, విస్తరణ ఒక సహజ పరిణామం.

## పరిశుద్ధుల ఉద్యమం, నగర మార్పు

యెరుషలేము, సమరయలు పరిశుద్ధాత, విశ్వాసం, శక్తి, సూచక క్రియలు, అద్భుతాలు సమృద్ధిగా కలిగిన స్తెఫను, ఫిలిప్పులాంటి సాధారణ విశ్వాసుల వల్ల ప్రభావితమయ్యాయి (అపో. కా. 6:8; అపో. కా.8:5-8).

అదేవిధంగా యెరూషలేము నుంచి వెళ్ళిన విశ్వాసుల ద్వారా ఫొనీకయ, కుప్ర, అంతియొకయలు సువార్తచేత జయించబడ్డాయి (అపో.కా.11:19-21). వీళ్ళు కేవలం సూచక క్రియలు, అద్భుతాలతో సువార్తను ప్రకటించడం ద్వారా మొదటిసారి సంఘాలను లేదా రాజ్యపు సహవాసాలను స్థాపించిన సాధారణ విశ్వాసులు.

అదేవిధంగా విశ్వాసులమైన మనం సూచక క్రియలు, అద్భుతాలు, ఆశ్చర్యకార్యాలు చేయడానికి సిద్ధపరచబడినప్పుడు, నగరాలు అట్టడుగు స్థాయి నుంచి మార్పు చెందడం చూస్తాం.

నగరాన్ని మార్చే మన ప్రయత్నాలు చాలావరకు నాయకులను సేవకులను ఒకచోటికి చేర్చే దాని మీదే దృష్టిని పెడుతున్నాయి. ఇది ముఖ్యం, అవసరమే. కానీ, పరిశుద్ధుల ఉద్యమం అట్టడుగు స్థాయిలో నగర మార్పుకు దారి తీస్తుంది. మనం నగరాన్ని ప్రభావితం చేసే పేరులేని, ముఖంలేని పరిశుద్ధుల తరం లేవడం చూస్తాం.

## నగరంలోని అపొస్తలులను, ప్రవక్తలను గుర్తించడం

నగరంలోని అపొస్తలులు నగర మార్పుకు ఒక ముఖ్య సాధనం. అపొస్తలులు, అపొస్తలిక సేవలు రావడం పోవడం చాలదు. మనకి నగరంలో నివసిస్తూ, నగరానికి కట్టుబడి ఉండి, నగర మార్పుకు అపొస్తలిక దర్శనాన్ని, వ్యూహాన్ని, నాయకత్వాన్ని అందించగల అపొస్తలులు కావాలి. నగరమంతా వ్యాపించి ఉన్న సంఘం లేచి నగరంలో ఒక శక్తిగా అవ్వడానికి నగరంలోనే అపొస్తలులు, ప్రవక్తలు తయారవ్వడం అవసరం.

నగరంలోని క్రీస్తు సంఘం, వాళ్ళు సేవలో ఉన్నా, బహిరంగ స్థలంలో పని చేస్తున్నాసరే, నగరంలో నివాసముండే యధార్థవంతులైన అపొస్తలులను, ప్రవక్తలను గుర్తించడం మొదలుపెట్టాలి. సంఘంలో, బహిరంగ స్థలంలోను ఉన్న అపొస్తలులను, ప్రవక్తలను మనం గుర్తించాలి.

బెంగుళూరు లాంటి పెద్ద నగరాల్లో, యథార్థవంతులైన అపొస్తలిక, ప్రవచనాత్మక నాయకులు చాలామంది తప్పకుండా ఉంటారు. ప్రభువు లేవనెత్తే ఈ నాయకులు నగరమంతటికీ ఒక దర్శనాన్ని అందిస్తారు. నగరంలోని ఒక నిర్దిష్ట భాగంలో సంఘములన్నిటిలోని విశ్వాసులను కలుపుకొని దేవుని రాజ్యం ఏర్పాటు కోసం ఒక నమూనాను అందిస్తారు. వాళ్ళు నగరం లేదా సమాజంలోని ఆ ప్రాంతం/భాగాన్ని జయించడానికి అపొస్తలిక నాయకత్వాన్ని అందిస్తారు. అటువంటి అనేకమంది అపొస్తలిక నాయకులు లేవడం మనం చూస్తాం, వాళ్ళ ఐక్య ప్రయత్నాలు నగరంలో మార్పుని తెస్తాయి.

ఒక సాధారణ సమస్య ఏంటంటే అపొస్తలిక నాయకులు సమాజంలో ఒక ప్రత్యేక భాగంలోకి చొచ్చుకొని వెళ్లడానికి నగర వ్యాప్తంగా నిలకడైన, కొనసాగే ప్రయత్నం కోసం బాధ్యతను తీసుకోడానికి ఇష్టంగా లేరు. దాని బదులు మన సంఘాల, సేవల పరిధిలోనే సుఖంగా పనిచేయడంలో ఉండిపోతున్నాం. మనం మన ఆలోచనల్లో మరీ సంకుచితమైన మనస్సుతో ఉంటే, రాజ్యపు- ఆలోచన విధానం కోసం నూతనంగా

మారవలసి ఉంది; లేదా తోటి సేవకులు మనల్ని తప్పుగా అర్థం చేసుకుంటారనే భయంతో ఉండడం వలన నడిపించడానికి అడుగువేయడానికి ఇష్టంగాలేము. ఒక నగరస్థాయి ఐక్య ప్రయత్నాన్ని నడపడం తేలికైనది కాదన్నది నిజమే. సవాళ్ళు చాలా పెద్దవి. మన స్థానిక సంఘాలు, సేవలకోసం మనం ఖర్చుపెట్టడంతోపాటు దీనికి కూడా సమయం, ప్రయత్నం అవసరం. కానీ మనం ఏది ముఖ్యమో, మన సొంత స్థానిక సంఘాలను, సేవలను కట్టుకోడమా లేక మన నగరం మొత్తానికి ఆయన రాజ్యం రావడం చూసి దానివల్ల లక్షలాదిమంది రక్షింపబడడమా, నిర్ణయించుకోవాలి!

నగరమంతా వ్యాపించి ఉన్న సంఘం రాజ్యపు-ఆలోచనావిధానాన్ని పెంచుకొని, నగరంలో దేవుడు లేవనెత్తుతున్న అసలైన అపొస్తలిక, ప్రవచనాత్మక నాయకులను గుర్తించి, నిర్ధారించుకొని వాళ్ళని చుట్టుముట్టాలి. నగరం లోపటి అపొస్తలిక, ప్రవచనాత్మక నాయకులు నగర వ్యాపిత సంఘాన్ని సిద్ధపరచడానికి ఒక ఐక్య కార్యాచరణను అభివృద్ధి చేయడానికి ఒక దగ్గరకు రావాలి, నగర మార్పుకు చాలా ఐక్య కార్యక్రమాలకు మార్గం సుగమం అవ్వాలి. నగరమంతా వ్యాపించి ఉన్న సంఘం ప్రాథమిక సహకారాన్ని దాటి కార్యక్రమాలు/సదస్సులు/మీటింగులు చేయడానికి ఆత్మలో ఒక ఐక్యతా వేదికకు రావాలి. హృదయంలోను మనస్సులోను మార్పు రావాలి. ఈ ఐక్యతావేదికలో జీవించడమే మనల్ని నగర మార్పు దిశగా అవసరమైన చర్యలు తీసుకోడానికి మనకు సహాయపడుతుంది.

నగరమంతా వ్యాపించి ఉన్న సంఘం, ఆత్మ యొక్క ఐక్యతలో జీవించి పనిచేయగలిగితే, పరిశుద్ధుల ఉద్యమం గనక సేవా పరిచర్యను చేయడానికి ఉత్పత్తి చేసిన విశ్వాసుల సైన్యాన్ని జోడిస్తే, మన నగరాలు ప్రభువైన యేసు క్రీస్తు కోసం శక్తివంతంగా తాకబడడం చూస్తాం!

## మోసపూరితమైన గుంటల్ని ముందుగానే చూడడం

రాబోయే అపాయాలను ఆటంకాలను ముందుగానే చూసి వాటిని మనమెలా అధిగమించవచ్చు?

పరిణతిలేని నాయకత్వం

- నాయకులు ఇంకా రాజ్య-మనస్తత్వం బదులు “నా పరిచర్య” మనస్సుతోనే ఉండడం.
- నాయకులు మతాచారాలకు అంటిపెట్టుకొని ఉండి, ఆ ఆచారాలను ప్రజలను తమ అధీనంలో పెట్టుకోడానికి వాడడం.

- నాయకులు గుర్తింపుని, కీర్తిని కోరుకుంటూ, తమని తాము హెచ్చించుకొనే కోరికతో ఉండడం.
- మన ప్రభువైన క్రీస్తు మీద దృష్టిని పెట్టడానికి బదులు, అపొస్తలిక నాయకులపై దృష్టిని పెట్టి వాళ్ళని హెచ్చించేలా ప్రజలను చేసే దురాగతాలు. ప్రజలను ఒకే అపొస్తలిక నాయకుని మీద దృష్టిని పెట్టేలా బలవంతపెట్టి, ఆవిధంగా ఇతర సేవకులనుండి తీసుకొనకుండా వాళ్ళని అడ్డుకోవడం.
- నాయకులు నగరవ్యాపిత మార్పుకి నాయకత్వ బాధ్యతను తీసుకోకపోవడం, తెగింపు చేయకపోవడం.
- నాయకులు ఇతర నాయకులతో సంబంధాలను "రాజ్యపు-మనస్తత్వం" పేరున దుర్వినియోగం చేస్తుంటారు, కానీ నిజానికి స్వార్ధపూరిత కార్యక్రమాలను ప్రచారం చేసుకుంటారు. అయితే, పరిణతి చెందిన నాయకులు దీనిని గుర్తించి, జ్ఞానం, వివేకంతో అటువంటి ప్రయత్నాలను నివారిస్తారు, అదేవిధంగా తమ హృదయాన్ని నేరాల బారిన పడకుండా కాపాడుకుంటారు.

నాయకులుగా మనకు చాలా అవగాహన అవసరం. నేను అనేదాని విషయంలో చనిపోడానికి ఇష్టపడాలి, మన సొంత సంఘం లేదా సేవను కాకుండా రాజ్యాన్ని హెచ్చించడానికి ఇష్టపడాలి.

పరిణతిలేని విశ్వాసులు

- విశ్వాసులు వాళ్ళకు వాళ్ళే చట్టంగా అవుతూ, నగరవ్యాపిత సంఘంలోని దైవిక క్రమాన్ని అతిక్రమిస్తున్నారు. మనం సహకారాన్ని, రాజ్యపు-మనస్తత్వాన్ని ప్రోత్సహించాలి, అయితే ఇది విశ్వాసుల్ని ఆధ్యాత్మిక నాయకత్వం, సంఘపరిపాలన విషయంలో వాక్యానుసారమైన బాధ్యతను అతిక్రమించడాన్ని అనుమతించదు.
- అహరోను మోషేకు వ్యతిరేకంగా, అబ్షాలోము దావీదుకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసినట్టు విశ్వాసులు దైవాభిషేక నాయకత్వం మీద తిరుగుబాటు చేస్తున్నారు. మనకు మోషే పట్ల యెహోషువ ఉన్నట్టు, సౌలు పట్ల దావీదు ఉన్నట్టు ఉండే విశ్వాసులు కావాలి.
- విశ్వాసులు జ్ఞానం, పరిణతి లేని ఆసక్తితో పనులు చేస్తున్నారు. అనుచిత పద్ధతులు, ఇతరులు సత్యాన్ని తిరస్కరించడానికి కారణం కావొచ్చు.

విశ్వాసులకు వాక్యంలో స్థిరత్వం, ఆత్మదేవుని  పనియొక్క ప్రత్యక్షత అవసరం.

## ఈ కింది పుస్తకాలు చదవండి

ఆల్ పీపుల్స్ చర్చ్& వరల్డ్ ఔట్ రీచ్, బెంగుళూరు వాళ్ళచే  ఉచితంగా ముద్రించబడిన *"నగరవ్యాప్త సంఘంలో దైవిక క్రమం."*

# 6. ప్రార్థన

## పరిశుద్ధులు లేవడం కోసం ప్రార్ధన

*ప్రియమైన తండ్రీ, మా నగరంలోని క్రీస్తుయొక్క శరీరం గురించి యేసునామంలో ప్రార్థిస్తున్నాం. ప్రతి మంచి పని కోసం బాగా సిద్ధపరచబడిన విశ్వాసులు లేవాలని, పుట్టాలని ప్రార్థిస్తున్నాం. మా నగరంలోని విశ్వాసులు అన్ని విషయాల్లో యేసులాగా ఉండుటకు లేవాలని ప్రార్థిస్తున్నాం. విశ్వాసులు పాఠశాలలు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, మా వీధుల్లో, కార్పొరేటు ఆఫీసుల్లో, క్రీడా మైదానంలో ప్రతిచోట సూచక క్రియలు, అద్భుతాలు, ఆశ్చర్యకార్యాలు చేయాలని, తద్వారా ప్రజలు యేసు నిజమని తెలుసుకోవాలని ఆయన్ని నమ్మాలని మేము ప్రార్థిస్తున్నాం.*

## నగరవ్యాపిత సంఘ ఎదుగుదలకు, ఐక్యత కోసం ప్రార్ధన

*డ్రీ, మా ప్రాంతంలోని నగరవ్యాపిత సంఘంలో ఆత్మయొక్క ఐక్యత కోసం ప్రార్థిస్తున్నాం. మా నగరంలోని క్రైస్తవ నాయకులు ఆత్మలోని బలమైన ఐక్యత వద్దకు రావాలని మేము ప్రార్థిస్తున్నాం. ఈ ఐక్యత మా నగరంలోని విశ్వాసులందరి మధ్యలో వ్యాపించాలని మేము ప్రార్థిస్తున్నాం. మా నగరంలో క్రీస్తు శరీరం బలంగా ఉండాలని, మా నగరంలో యేసుక్రీస్తు సువార్త విస్తరించడానికి, చొచ్చుకుపోడానికి పరిశుద్ధాత్మని శక్తితో లేవాలని మేము ప్రార్థిస్తున్నాం.*

## నగరంలో అపొస్తలులు, ప్రవక్తలు లేవాలని ప్రార్ధన

*ప్రభువా, మా నగరంలో నిజమైన అపొస్తలులు, ప్రవక్తలు లేవాలని ప్రార్థిస్తున్నాం. నగరంలో నీ సంఘం కోసం హృదయం కలిగిన, నగర మార్పుకోసం హృదయం గల అపొస్తలులు, ప్రవక్తలు లేవాలని మేము ప్రార్థిస్తున్నాం. వాళ్ళు నిజమైన దీనమనసుతో, శాంతగుణంతో నడవాలని మేము ప్రార్థిస్తున్నాము.*

*వాళ్ళు సంఘాలు, మతశాఖల పరిధులకు అతీతంగా, ఆయన రాజ్యం రావాలని, ఆయన చిత్తం మన నగరంలో నెరవేరాలనే ఒకే ఉద్దేశంతో జరిగే విశ్వాసుల సహకార ప్రయత్నాలకు నాయకత్వాన్ని అందించే బాధ్యతను తీసుకోవాలని మేము*

*ప్రార్థిస్తున్నాము. అటువంటి అపొస్తలులు, ప్రవక్తలు చాలా మంది మా నగరంలోని వివిధ రకాల పనులు జరిగే ప్రాంతాల్లోకి చొచ్చుకుపోవాలని, తద్వారా మా నగరం మొత్తం మార్పు చెందాలని మేము ప్రార్థిస్తున్నాము. వాళ్ళకి ప్రజలకొరకైన నిజమైన తండ్రి హృదయం ఇవ్వమని మేము ప్రార్థిస్తున్నాం.*

## నగర మార్పు కోసం ప్రార్ధన

*ప్రభువా, మా నగరం రక్షించబడాలని మేము ప్రార్థిస్తున్నాం. మా నగరంలోని లక్షలాదిమంది యేసు క్రీస్తు నందలి రక్షించే విశ్వాసం వద్ధకు రావడం చూడాలని కోరికగా ఉంది. మా నగరం అధ్యాత్మికంగా, నైతికంగా, జీవితంయొక్క అన్ని ఇతర విషయాల్లో మార్పుచెందును గాక. యేసు నామంలో మేము ఈ ప్రార్ధన చేస్తున్నాం. ఆమెన్!*

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చ్ ఒక స్థానిక సంఘంగా తన పరిధిని మించి ఇండియా అంతటా, ముఖ్యంగా ఉత్తర ఇండియా వరకు తన పరిచర్యను జరిగిస్తున్నది. మా ప్రత్యేక దృష్టి (ఎ) నాయకులను బలోపేతం చేయడం, (బి) సంఘాల్లోని యువతను పరిచర్యకు సిద్ధపరచడం, (సి) క్రీస్తు శరీరమైన సంఘాన్ని వృద్ధిపరచడం. యౌవనస్తుల కోసం అనేక శిక్షణా సెమినార్లు, క్రైస్తవ నాయకుల కాన్ఫరెన్సులు సంవత్సరం అంతటా జరిగిస్తుంటాము. అవే కాక, విశ్వాసులను వాక్యంలో, ఆత్మలో బలోపేతం చేయాలనే లక్ష్యంతో వేల సంఖ్యలో మా ప్రచురణలు ఇంగ్లీషులో, ఇతర భారతీయ ప్రాంతీయ భాషల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నాము.

ఒకేసారి లేక ప్రతి నెలా క్రమంగా కొంత కానుక పంపించడం ద్వారా మాతో ఆర్థికంగా భాగస్వాములు కావలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశంలో జరుగుతున్న ఈ గొప్ప పరిచర్యకు సహాయంగా మీరు పంపే కానుక ఎంత అయినా కృతజ్ఞతతో స్వీకరించ బడుతుంది.

మీరు మీ కానుకని చెక్కు ద్వారా లేక బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా, ''ఆల్ పీపుల్స్ చర్చ్, బెంగళూరు'' పేరున మా ఆఫీసు అడ్రసుకు పంపించవచ్చు. లేక నేరుగా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మా బ్యాంక్ ఎకౌంట్‌లో జమ చేయవచ్చు.

గమనిక: ఇండియాలోని బ్యాంక్ ఎకౌంట్‌ల ద్వారా పంపే కానుకలను మాత్రమే ఆల్ పీపుల్స్ చర్చ్ స్వీకరించగలదు. మీరు మీ కానుక పంపేటప్పుడు మీకిష్టమైతే ఎపిసి పరిచర్యలో ఏ విభాగంలో దానిని వాడాలని మీరు కోరుతున్నారో దానిని మాకు తెలియజేయవచ్చు. ఇతర వివరాల కోసం దయచేసి మా వెబ్‌సైట్ apcwo.org/give లో చూడవచ్చు.

మీకు వీలైనప్పుడల్లా మాకోసం, మా పరిచర్య కోసం ప్రార్థించడం మరచిపోవద్దు.

మీకు మా కృతజ్ఞతలు, దేవుడు మిమ్మల్ని దీవించును గాక !

# Free Publications

A Church in Revival*
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks*
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change*
Code of Honor
Divine Favor*
Divine Order in the Citywide Church
Don't Compromise Your Calling*
Don't Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God's Purpose for Your Life
Gifts of the Holy Spirit
Giving Birth to the Purposes of God*
God Is a Good God
God's Word—The Miracle Seed
How to Help Your Pastor
Integrity
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife*
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don't Take Them
Open Heavens*
Our Redemption
Receiving God's Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith *
The Conquest of the Mind
The Father's Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus *
The Night Seasons of Life
The Power of Commitment*
The Presence of God
The Redemptive Heart of God
The Refiner's Fire
The Spirit of Wisdom, Revelation and Power*
The Wonderful Benefits of speaking in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different*
Who We Are in Christ
Women in the Workplace
Work Its Original Design

PDF versions of all the above books are available for free download from our church website at apcwo.org/books. Many of these books are also available in other languages. To request your free copy of these books, please send an email to bookrequest@apcwo.org

*Available only as PDF

Also visit our church website for free Audio and Video sermons, Sermon notes (apcwo.org/sermons), and many other resources you can use.

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

ఆల్ పీపుల్స్ చర్చ్ (ఎపిసి)లో బెంగళూరు నగరంలో మేము ఉప్పుగా, వెలుగుగా ఉంటూ, ఇండియా దేశానికీ, ఇతర ప్రపంచ దేశాలకూ ఒక స్వరంగా పనిచేయాలని మా దర్శనం.

ఎపిసి లో సంపూర్ణమైన, రాజీపడని దేవుని వాక్యాన్ని పరిశుద్ధాత్మ అభిషేకం, నడిపింపు ద్వారా అందించాలన్నది మా దృఢమైన తీర్మానం. మధురమైన సంగీతం, సృజనాత్మకమైన బోధన, అత్యంత నైపుణ్యంతో కూడిన వాదనలు, సమకాలీన పరిచర్య విధానాలు, అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం, ఇవేవీ దైవాభిషేకంతో, పరిశుద్ధాత్మ సూచనలతో, ఆశ్చర్యకార్యాలతో, సూచకక్రియలతో, పరిశుద్ధాత్మ వరాల కుమ్మరింపుతో (1కొరింథీ 2.4,5, హెబ్రీ 2.3,4) కూడిన వాక్య ప్రకటనకు ప్రత్యామ్నాయాలు కానేరవని మేము నమ్ముతున్నాము. మా ప్రధానాంశం యేసు ! మా వస్తువు దేవుని వాక్యం ! మా విధానం పరిశుద్ధాత్మ శక్తి ! మా భారం ప్రజలు ! మా గమ్యం క్రీస్తులోకి పరిపక్వత !

మా ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. ఇండియాలోని ఇతర ప్రాంతాల్లో మా కార్యాలయాలు ఉన్నాయి. ఆల్ పీపుల్స్ చర్చ్బ్రాంచిలు ఎక్కడెక్కడ ఉన్నాయి అనే సమాచారం కోసం మా వెబ్సైట్ www.apcwo.org/locations . చూడండి, లేక contact@apcwo.org. కి ఒక ఇమెయిల్ పంపండి.

# నిన్ను ప్రేమిస్తున్న దేవుడు నీకు తెలుసా?

సుమారు 2000 సంవత్సరాలకు ముందు, దేవుడు ఈ లోకంలోకి ఒక మనిషిగా వచ్చాడు. ఆయన పేరు యేసు. ఆయన పరిపూర్ణంగా పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరధారియైన దేవుడు కాబట్టి, ఆయన చెప్పినవన్నీ, చేసినవన్నీ మనకు దేవుణ్ణి బయలుపరిచాయి. ఆయన మాట్లాడిన మాటలు సాక్షాత్తు దేవునివే. ఆయన చేసిన పనులన్నీ దేవుని కార్యాలే. యేసు భూమిమీద అనేక అద్భుతాలు చేశాడు. ఆయన రోగులను, శ్రమలో ఉన్నవారిని బాగుచేశాడు. ఆయన గుడ్డివారి కన్నులు తెరిచాడు, చెవిటివారికి వినికిడినిచ్చాడు, కుంటివారిని నడిపించాడు, ప్రతి విధమైన వ్యాధిని, రోగాన్ని స్వస్థపరచాడు. కొద్ది రొట్టెలను అత్యధికంగా చేసి ఆకలితో ఉన్నవారిని అద్భుతంగా పోషించాడు, తుపానులను అణచాడు, ఇంకా అనేక అద్భుతకార్యాలు చేశాడు.

ఈ కార్యాలన్నీ దేవుడు మంచి దేవుడనీ, ప్రజలు బాగుండాలని, సంపూర్ణులుగా, ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరేవాడనీ బయల్పరుస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలు తీర్చాలని కోరుతున్నాడు.

కాబట్టి దేవుడు మానవునిగా మారి మన లోకంలోకి రావాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనందరమూ పాపం చేసి, మనల్ని సృజించిన దేవుని యెదుట అంగీకృతం కాని పనులు చేశాము. పాపానికి పర్యవసానాలుంటాయి. పాపం దేవునికి మనకు మధ్య దాటలేని గొప్ప గోడలాగా ఉంది. పాపం దేవుని నుండి మనలను వేరుచేస్తుంది. మనలను సృష్టించిన వానిని ఎరుగకుండా, ఆయనతో అర్థవంతమైన అనుబంధంలో ఉండకుండా అడ్డుకుంటుంది పాపం. కాబట్టి మనలో అనేకులు ఈ ఖాళీని అనేకమైన వాటితో నింపుకోవడానికి ప్రయత్నిస్తుంటాం.

మన పాపానికి మరొక ఫలితం, దేవుని నుండి శాశ్వతంగా వేరుకావడం. దేవుని న్యాయస్థానంలో పాపానికి శిక్ష మరణం. మరణం అంటే దేవునితో నిత్యమూ వేరై నరకానికి వెళ్ళడం.

కాని శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విడిపించబడి దేవుని దగ్గరకు వెళ్ళగలం. ''పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము'' అని బైబిల్ చెబుతుంది (రోమా 6:23). తాను సిలువ మీద మరణించినప్పుడు, సర్వలోక పాపముల కోసం యేసు వెల చెల్లించాడు. మూడురోజుల తర్వాత ఆయన తిరిగి లేచినప్పుడు, తనను తాను సజీవునిగా అనేకులకు కనపరచుకొని, తిరిగి పరలోకానికి వెళ్ళాడు.

దేవుడు ప్రేమ, దయగల దేవుడు. ఏ ఒక్కరూ నరకంలో నశించిపోవడానికి ఆయన ఇష్టపడడు. అందుకే ఆయన వచ్చాడు. మానవ జాతికంతటికీ పాపం నుండి, దాని నిత్యశిక్ష నుండి విడుదల కోసం మార్గాన్ని ఏర్పరచడానికి. ఆయన పాపులను రక్షించడానికి వచ్చాడు- నీవంటి, నావంటి వారిని పాపము నుండి, నిత్యమరణం నుండి విడిపించడానికి.

ఈ ఉచితమైన పాప క్షమాపణ పొందడానికి, మనం ఒక్క పనిచేస్తే చాలని బైబిల్ చెబుతుంది- ప్రభువైన యేసు క్రీస్తు సిలువపై చేసిన కార్యాన్ని స్వీకరించి, పూర్ణహృదయంతో ఆయనయందు విశ్వాసముంచడం.

''ఆయన యందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును'' (అపొ.కా. 10:43).

''యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు'' (రోమా 10:9).

నీవు కూడా ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచితే, నీ పాపములకు క్షమాపణ, శుద్ధి పొందవచ్చు.

ప్రభువైన యేసు క్రీస్తులో, ఆయన నీ కోసం సిలువపై చేసిన కార్యంలో విశ్వాసముంచడానికి నిర్ణయం తీసుకోవడానికి సహాయపడే చిన్న ప్రార్థన కింద ఉంది. యేసు నీ కోసం చేసినదాన్ని నీవు స్వీకరించినట్లు ఒప్పుకోవడానికి, నీ పాపక్షమాపణ, పాపశుద్ధి పొందడానికి ఈ ప్రార్థన సహాయ పడుతుంది. ఈ ప్రార్థన కేవలం సూచనాత్మకం మాత్రమే. నీ సొంత మాటలలో కూడా నీవు ప్రార్థించవచ్చు.

*ప్రియమైన యేసు ప్రభువా, నీవు సిలువపై నాకోసం చేసిన కార్యాన్ని ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. నీవు నాకోసం మరణించావు, నీ ప్రశస్తమైన రక్తాన్ని నాకోసం*

*చిందించి, నేను క్షమాపణ పొందేలా నా పాపాలకు పరిహారం చెల్లించావు. నీలో విశ్వాసముంచేవారు వారి పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ చెబుతుంది.*

*నేడు నీలో విశ్వాసముంచడానికి, నీవు సిలువపై నా పాపాల కోసం మరణించి, తిరిగి లేచావని నమ్మి నిన్ను స్వీకరించడానికి నేను నిర్ణయించుకుంటున్నాను. నా సత్క్రియల వల్ల నన్ను నేను రక్షించు కోలేను, మరొక మానవుడెవడూ నన్ను రక్షించలేడని నేనెరుగుదును. నా పాపాలకు క్షమాపణ నాకై నేను సంపాదించుకోలేను.*

*ఈ రోజు నీవు నా కోసం మరణించావనీ, నా పాపాలకు పరిహారం చెల్లించావనీ, మరణం గెలిచి తిరిగి లేచావనీ, నా హృదయంలో నమ్మి, నానోటితో ఒప్పుకుంటున్నాను, నీపై విశ్వాసంతో నా పాపాలకు క్షమాపణను, పాపశుద్ధిని స్వీకరిస్తున్నాను.*

*యేసూ, నీకు స్తోత్రాలు ! నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింతగా ఎరగడానికి, నీకు నమ్మకస్తునిగా జీవించడానికి నాకు సహాయం చేయి, ఆమేన్.*


## DOWNLOAD THE FREE APP!

*Search for*

"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play




*A daily 5-minute video devotional.*
*A daily Bible reading and prayer guide.*
*5-minute Sermon summary.*
*Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.*
*Resources with sermons, sermon notes, TV programs, books, music and more.*

*IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!*

# ఆల్ పీపుల్స్ చర్చ్
# బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్

బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్ (ఎపిసిబిసి), బెంగళూరు, ఇండియా ఆత్మనింపుదల, ఆత్మాభిషేకంతో కూడిన ఆచరణాత్మక శిక్షణను అందిస్తూ, విద్యార్థులను పరిశుద్ధాత్మ యొక్క అసామాన్యమైన శక్తితో, స్వచ్ఛమైన సిద్ధాంత ప్రాతిపదికతో, మేధోపరంగా ఉత్తేజితమైన దేవుని వాక్య పఠనంలో శిక్షణ నిస్తుంది. దైవ స్వభావనిర్మాణం, లోతైన దేవుని వాక్య బోధన, శక్తివంతమైన సూచనలు, ఆశ్చర్య కార్యాలు, సూచకక్రియలు - ఇవన్నీ ప్రభువుతో మనం కలిగి ఉండే సన్నిహిత సంబంధంలో నుండి ప్రవహిస్తాయని మేము నమ్ముతాము.

ఎపిసి బైబిల్ కాలేజీలో స్వచ్ఛమైన బోధన మాత్రమే కాక ఆచరణాత్మకమైన దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం, ఆయన సన్నిధిని, దేవుని సహజాతీత కార్యాలను గురించి నొక్కి చెప్పబడతాయి. అనేకమంది యువతీ యువకులు ఇక్కడ శిక్షణ పొంది, తమ జీవితాలలో దేవుని పిలుపును సంపూర్తి చేయడానికి బయటికి పంపబడ్డారు.

మేము అందించే కోర్సులు

సర్టిఫికెట్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (సి.టిహెచ్.) లో ఒక సంవత్సరం కోర్సు
డిప్లొమా ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (డి.టిహెచ్) లో రెండు సంవత్సరాల కోర్సు
బేచిలర్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (బి.టిహెచ్) లో మూడు సంవత్సరాల కోర్సు

వారం అంతా సోమవారం నుండి శుక్రవారం వరకు ఉ. 9.00 నుండి మ. 1.00 వరకు క్లాసులు జరుగుతాయి. స్థానికంగా ఉండేవారు, వివిధ వృత్తుల్లో పనిచేస్తున్నవారు, గృహిణులు ఈ క్లాసులకు హాజరై ఆ తరవాత మ. 1.00 నుండి తమ పనులకు వెళ్లవచ్చు. ఇక్కడే నివాసం ఉండాలని కోరే యువతీ యువకులకు ప్రత్యేకమైన హాస్టల్ వసతి సౌకర్యం ఉంది. వారం దినాల్లో మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం. వరకు విద్యార్థులు ఫీల్డ్ వర్క్‌లో, ప్రత్యేకమైన సెమినార్లు, ప్రార్థన, ఆరాధన సమయాల్లో పాల్గొనేలా కార్యక్రమం ఉంటుంది. బయటి నుండి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్నం క్లాసులు ఐచ్ఛికం. వారాంతంలో ప్రతి విద్యార్థి ఆయా స్థానిక సంఘాల్లో పరిచర్య చేయడానికి ప్రోత్సాహం అందిస్తాం.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికీ, కాలేజీ, కార్యక్రమాలు, ప్రవేశం విధి విధానాలు, బోధనా రుసుము మొదలైన వాటిని తెలుసుకోడానికీ, దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకోడానికి మా వెబ్‌సైట్ apcwobiblecollege.org ని దర్శించండి.

ఎపిసి-బిసి నేషన్స్ అసోసియేషన్ ఫర్
థియలాజికల్ ఎక్రిడిటేషన్ (నాటా)
ద్వారా గుర్తింపు పొందినది

మనం ఇప్పుడు విశ్వాసులు "సర్వలోకంలోని" గుర్రాలు, సమాజాలు, అంతర్జాతీయ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ వ్యవస్థలు – వీటన్నిటిలోకీ చొచ్చుకుపోయి యేసు క్రీస్తు కనపరచిన అపోస్తలిక ప్రభావాన్నీ, ప్రభువు యొక్క ప్రవచనాలను పలకడం, రోగులను స్వస్తపరచడం, దయ్యాలను పారదోలడం, మహాత్కార్యాలను జరిగిస్తూ సువార్త ద్వారా ప్రజల జీవితాలపై ప్రాభావం చూపడం అనే క్రియలను జరిగించడానికి సన్నద్ధం కావాలల్సిన కాలంలో ఉన్నాం. విశ్వాసులు తమ సోఫాలను వెచ్చన చేసుకొంటూ ఆ పరిచర్య అంతా కేవలం నాయకులకు చెందినది అని భావించే సమయం కాదు. ఈ భూమిపై దేవుని చిత్తాన్ని జరిగించాల్సిన బాధ్యత దేవుని ప్రజలందరిదీ.

క్రైస్తవ పరిచారకులుగా అది జరిగేలా చూడాల్సిన బాధ్యత మనందరికీ ఉంది. ఇదంతా "మన" గురించి కాదు, ఇది "వారి" గురించి – అంటే పరిసుద్ధులు – దేవునిప్రజలు గురించి.

ప్రతి దేవుని బిడ్డా సన్నద్ధమై దేవుని ప్రస్తుత కదలికలో కేంద్రభాగంగా ఉండటాన్ నేర్చుకోవాలి. ఆ విధంగా క్రీస్తు ఒక బలమైన, పరిపూర్ణమైన, మచ్చ, డాగు లేని తన శరీరాన్ని కలుసుకోడానికి మనం కృషి చేయాలి.

ఆశిష్ రాయిచూర్

All Peoples Church & World Outreach
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043

Karnataka, INDIA
Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org